# అరెస్టు చేయకపోతే ఆందోళనే



24 గంటల్లోపు బాధితుడు రామకృష్ణకు న్యాయం జరగాలి

చేయకపోతే నేనే స్టేషన్‌కొస్తా

అర్బన్ సిఐతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 27, జనవరి 2023 16 పేజీలు


# ఘనంగా గణతంత్ర వేడుకలు



జెండా ఆవిష్కరించిన కలెక్టర్ విపి గౌతమ్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

**రఘునాథపాలెం, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించి అన్ని రంగాలలో ఖమ్మం జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

జిల్లాలో 55 కంటి వెలుగు బృందాలను ఏర్పాటు చేసి అర్హులైన 15,81,782 మందికి స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి నాణ్యమైన కళ్ళద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు చేపట్టి దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి తగిన చికిత్సలు అందిస్తామని అన్నారు. ఇప్పటి వరకు 38,418 మందికి పరీక్షలు చేసి 11,530 మందికి కళ్ళద్ధాలు ఇవ్వడం జరిగిందని వివరించారు దళితబంధు పథకం అమలుకు జిల్లాలోని చింతకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేయడంతో మండలంలో ఉన్న దళితులందరికీ సంపూర్ణంగా పథక లబ్ధి పొందేలా కార్యాచరణ చేశామని అన్నారు.ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందించడం ద్వారా లబ్ధిదారుని ఆసక్తి మేరకు వివిధ రంగాలలో యూనిట్లు నెలకొల్పుకొని ఆర్థికాభివృద్ధి సాధించేందుకుగాను రూ. 346.20 కోట్లతో 3462 యూనిట్లను గ్రౌండింగ్ చేసుకున్నామని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 100 యూనిట్ల చొప్పున 483 యూనిట్లను 48.30 కోట్లతో గ్రౌండింగ్ చేశామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అధికారిక పోర్టల్ ధరణి ద్వారా 45667 దరఖాస్తులు స్వీకరించగా,

2 లో..





## మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

3లో

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ అనుదీప్





# సీతారామా.. ఇదేం ఖర్మ?

2 లో..

**భద్రాచలం-సత్తుపల్లి ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనుల్లో మితిమీరిన జాప్యం వల్ల..,అసలిది ఈ టెర్మ్‌లో పూర్తవుతుందా అనే అనుమానాలు అన్నివైపుల్నించీ వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో..ఖచ్చితంగా సంపూర్ణం కాదనే ధృవపడుతున్నది. కర్ణుడిచావుకి సవాలక్ష కారణాలన్న చందంగా..,ఈ ఎత్తిపోతలకున్న అనేక విఘ్నాల్లో .,సత్తుపల్లి మండలంలోని "టన్నెల్ కెనాల్" నిర్మాణం కూడా ఒక ప్రధానమైంది. అది అందుబాటులోకి వస్తే తప్ప, సాగునీరు ముందుకు పారదు. అసలిదింతదాకా మొదలేకాలేదిది మరి. ఇరిగేషన్ పెద్దలు మాత్రం సీతారామాలిఫ్ట్ పేరుతో కొద్దినెలలుగా నానా హంగామా చేస్తున్న విషయం తెలిసిందే. అదంతా వట్టి "హంబక్" అని ఈ పర్యవసానం ద్వారా ఎద్దేవా చేయాల్సి వస్తున్నందుకు, జర్నలిస్టులుగా మాకూ బాధగానే ఉన్నది. పాలకులకో, శాఖాపర నిపుణులకో, గుత్తేదారులకో మేం వ్యతిరేకం కాదు. కానీ వాస్తవాలను, పచ్చి నిజాలనూ ప్రజలకు తెలియజేయడమే మా ఉద్దేశ్యం. దాన్ని పక్కన పెట్టి అసలు

ప్రతిష్ఠాత్మక లిఫ్ట్ పథకంలో మితిమీరిన జాప్యం

రెండేళ్ళు పట్టే "టన్నెల్" నిర్మాణం మొదలుకానే లేదు

అయిపోయిన టెండర్ షెడ్యూల్

ఈ పోర్షన్ పూర్తికాకపోతే అంతా అసంపూర్ణమే

డబ్బులు లేకే అవస్థలంటున్న నిపుణులు

ఎన్నికలు ముంచుకొస్తున్నందున అయోమయం

# భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా

దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్న మోడీ

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



2లో...



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటి వరకు 38861 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. పిఓబి దరఖాస్తులు ప్రజల నుండి 14704, సుమోటో క్రింద 82403, మొత్తం 97107 దరఖాస్తులు స్వీకరించగా ఇప్పటి వరకు 89059 దరఖాస్తులు పరిష్కరించామన్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం, రెమిడిచర్ల, పెనుబల్లి మండలం తాళ్ళపెంట, మందాలపాడు, లంకపల్లి, సత్తులపల్లి మండలం బేతుపల్లి, కారేపల్లి మండలం మాదారం, కల్లూరు మండలం లోకారం గ్రామాల్లో బల్క్ సమస్యలు పరిష్కరించి 582 మంది లబ్ధిదారులకు 1158.32 ఎకరాలకు పాసు పుస్తకాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు పంట పెట్టుబడికి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ పథకం రైతులకు యాసంగి, ఖరీఫ్ రెండు సీజన్లకు గాను ఎకరానికి రూ. 5 వేల చొప్పున రెండు విడతలుగా సంవత్సరానికి రూ. 10వేలు రైతు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రైతుబంధు పథకం కింద యాసంగి 2022కు గాను ఇప్పటి వరకు 3,02,057 మంది రైతులకు రూ. 295.74 కోట్లు, రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశామని, దీనితో పాటు నేటి వరకు పది విడతల్లో భాగంగా మొత్తం రూ. 3070.17 రూపాయలను రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు.

మన ఊరు - మన బడిలో భాగంగా మొదటి విడతగా 2021-2022 సంవత్సరంలో జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల నుండి అధిక నమోదు కలిగిన 426 పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌళిక వసతును మరింత మెరుగు పరిచే బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. రూ.135 కోట్లతో పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, మన ఊరు - మన బడి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. రూ. 100 కోట్లతో గోళ్ళపాడు చానల్ ఆధునికీకరణ పనులు చేపట్టి పూర్తి చేసుకున్నామని, గతంలో మురికివాడలో పారిశుధ్య సమస్యలతో దుర్గంధంతో నిండి ఉండే





ప్రాంతం నేడు పార్కులు, ఓపెన్ జిమ్‌లతో ఎంతో ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్నాయని వివరించారు. ప్రముఖులు ప్రొఫెసర్ జయశంకర్, మంచికంటి కిషన్‌రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, యండి రజబ్ అలీ, పద్మశ్రీ వనజీవి రామయ్య, కాళోజి నారాయణరావుల పేర్లతో పార్కులు ఏర్పాటు చేసుకోవడం గర్వకారణమన్నారు. రూ. 53.20 కోట్లతో వివిపాలెంలో ఖమ్మం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని అన్ని హంగులు, ఆధునిక సౌకర్యాలతో పూర్తి చేసుకోవడమే కాక ఈ వేదికగా గణతంత్ర వేడుకలు జరుపుకోవడం ఆనందాయకమన్నారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సత్తులపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావు, అదనపు కలెక్టర్‌లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, అదనపు డిసిపి డాక్టర్ షబరీష్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారామా..ఇదేం ఖర్మ ?

(మొదటి పేజీ తరువాయి..)

విషయం లోకి వస్తే..,ఈ నిర్మాణం సత్తుపల్లి మండలంలోని అన్నదైవం చెరవు దాటిన తరువాత, రోళ్ళపాడు వైపు వెళ్ళే ప్రధాన కాలువకు మధ్యలో చేపట్టాల్సి ఉటుంది. దుమ్ముగూడెం వద్ద ప్రాజెక్ట్ స్టాటింగ్ పాయింట్ తరువాత.,లిఫ్ట్‌నెంబర్:3 కి లిఫ్ట్‌నెంబర్:4 కి మధ్య భాగంలో ఈ పోర్షనే అత్యంత ప్రధానం. ఇది కంప్లీట్ అయితేనే తప్ప, లక్ష్యం నెరవేరదు. సత్తుపల్లి,దమ్మపేట,అశ్వారావుపేట మండలాలకు సీతారామాలిఫ్ట్ కాలువల ద్వారా సాగునీరు చేరేది ఈ మార్గం గుండానే. అంటే దాదాపు ఈ డిజైన్‌లో 50శాతం ఇక్కడి "టన్నెల్ కెనాలే" కీలకమన్నమాట. ఈలాంటి పరిస్థితుల్లో నేటిదాకా టన్నెల్ పనులకు టెంకాయే కొట్టలేదంటే.,దీనిమీద అధికారులకు ఎంత శ్రద్ధ ఉన్నదో మళ్ళీ చెప్పక్కర్లేదు. వారిని అనడంకూడా సరికాదేమో. నిధుల కొరత వల్ల యంత్రాంగం చేతులెత్తేసిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ తోపాటుగా, ప్రజలంతా ఈ బృహత్తర సాగునీటి ఎత్తిపోతల పై ఆశలు పెంచుకున్నారు.

### ఈ నిర్మాణం అంత తేలికకాదు :

ఈ టన్నెల్ నిర్మాణం అంత తేలిక కాదని సంబంధిత ఇంజనీరింగ్ నిపుణులు కొందరు ప్రభాతవార్తతో ఇష్టాగోష్ఠిగా ప్రస్తావించారు. దీని చుట్టుకొలత 5మీటర్లుగా ఉన్నది. అంటే గరిష్ఠంగా 15అడుగుల కైవారంతో కిలోమీటరన్నర దూరం తవ్వాలి. దీనిగుండా సాగునీరు అత్యంత వేగంగా ప్రవహిస్తుంది కాబట్టి, ఎక్కడా కూడా కూలిపోకుండా అగుగడుగునా నిర్మాణాన్ని పటిష్ఠంగా స్టీల్ అమరికలు, లైటింగ్ సదుపాయాలు, ఇలా ఒకటేమిటి ఎన్నెన్నో..,సాంకేతిక జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ ఒక్క భాగానికే ఏకంగా రూ.58కోట్లు ఖర్చవుతుంది. అసలు పనులంటూ మొదలెట్టి, విఘ్నాలు లేకుండా పగలూ రాత్రీ శ్రమిస్తేనే ఇది పూర్తవడానికి గరిష్ఠంగా 2ఏళ్ళు పడుతుందట. ఏకకాలంలో రెండువైపులనుంచీ పనులు చేసుకుంటూ పోవాలి. ఇలా చేయకపోతే ఆ రెండేళ్ళ కాలపరిమితి కూడా చాలదంటున్నారు. ఈ పనులకోసం ప్రత్యేక మిషనరీ, నిపుణులు అవసరపడతారు. వీటిని అందరూ చేయరు. ఓపెన్ కెనాల్స్ అంటే అత్యవసరమనుకుంటే ఇంకో నాలుగు జెసిబిలు పెట్టి తవ్వేసి, నిర్ణీత సమయానికి అందించవచ్చని అనుకోవచ్చు. కానీ ఇదేంటి..,ఇంత కష్టతరమైన సొరంగ మార్గాన్ని ఇంకా మొదలేపెట్టకుండా, ప్రాజెక్ట్‌ని అప్పుడిస్తాం, ఇప్పుడిస్తాం అంటూ తేదీలు ప్రకటించడం కేవలం మభ్యపెట్టడమనే విమర్శలకు ఆధారాలు ప్రత్యక్షంగా మనకే కనిపిస్తున్నాయి. ఇది పూర్తికాకుండా సత్తుపల్లి-అశ్వారావుపేట-దమ్మపేట మండలాలకు అసలు సాగునీరే పారదని గూగుల్‌మ్యాప్‌లో పొందుపరచబడిన మ్యాప్ చెబుతున్నది. ఇది పబ్లిక్ డొమైన్‌లోనే ఉన్నందున, మేము కూడా ఈ విషయాన్ని చెప్పగలుగుతున్నాం. "సబ్జెట్‌టుకరెక్షన్" ఇది సరికాకపోతే, సమగ్ర సమాచారాన్ని సరిచేసి ఇంజనీర్లు చెప్పాలి.

### ఎన్నికలు ముంచుకొస్తున్నాయి కదా మరి ??

ఈ వార్త చూసిన తరువాత ప్రభుత్వం స్పందించి రాత్రికి రాత్రి బడ్జెట్ సమకూర్చి, తెల్లారేసరికి పనులు మొదలెట్టినా..,టెక్నిషియన్ల సమాచారం ప్రకారం ఈ కిలోమీటరన్నర సొరంగ మార్గం 2025 జనవరికి పూర్తవుతుందన్నమాట. ప్రస్తుత సర్కార్ కాలపరిమితి మరి ఈ ఏడాది నవంబర్ వరకే కదా. అంటే ప్రస్తుత టెర్మ్‌కి దీన్ని మర్చిపోవడమేనన్నమాట. ఆ తరువాత పరిస్థితులెలా ఉంటాయో..,అంతా అనుకున్నట్లే రాజకీయ పర్యవసానాలుంటాయో లేదో..,ఇవేమీ ఎవ్వరం ఖచ్చితంగా చెప్పలేనివి. ఉభయ ఖమ్మం జిల్లా ప్రజల అదృష్టం బావుండి, మళ్ళీ ఇదే సర్కార్ వస్తే మాత్రం తదుపరి ప్రభుత్వ టెర్మ్‌లోనైనా ప్రతిష్ఠాత్మక లిఫ్ట్ ఇరిగేషన్ సాకారమవుతుందనే అందరూ అనుకుంటున్నారు. అంటే వచ్చే తొమ్మిదిమాసాల్లో ఎలాగూ పూర్తికాదని చెప్పడం లేదుగానీ..,ఏమో ఈ మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, టన్నెల్‌కి పైభాగాన అంటే దుమ్ముగూడెం పరాసరాలనుంచి ముల్కలపల్లి, చంద్రుగొండ మండలాలకు (టన్నెల్‌తో నిమిత్తం లేనటువంటి భాగం) సాగునీరందించినా ఆశ్చర్యపోవక్కర్లేదు. ఎందుకంటే ఇది నేరుగా ముఖ్యమంత్రి ప్రమేయమున్న కార్యక్రమం. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవేముంది కనుక.

# అరెస్టు చేయకపోతే ఆందోళనే

రఘునాథపాలెం, ప్రభాతవార్త, జనవరి 26




వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన రామకృష్ణపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం రాత్రి రామకృష్ణ ఇంటికి వెళ్లిన పొంగులేటి సంఘటన పూర్వపరాలను అడిగి తెలుసుకున్నారు. ఓ యూట్యూబ్ చానల్‌తో శ్రీనన్న గెలుస్తాడు అన్నందుకు కొంద మంది వ్యక్తులు తనపై దాడి చేశారని బాధితుడు వాపోయాడు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ రామకృష్ణతో శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. సంఘటన జరిగి 72 గంటలు కావస్తున్నా బాధితుడు రామకృష్ణకు, అతని కుటుంబానికి న్యాయం జరగలేదు రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. ఏం చేస్తారో నాకు తెలియదు. మరో 24 గంటల్లో బాధితుడు రామకృష్ణకు న్యాయం జరగాలి. జరగకపోతే నేనే స్టేషన్‌కొస్తా. న్యాయం జరిగే వరకు అక్కడే ఉంటానని అన్నారు. అండగా ఉంటానని, అన్ని విధాల ఆదుకుంటానని రామకృష్ణకు, అతని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

# భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ

ఎర్రుపాలెం, జనవరి 26, ప్రభాతవార్త ః

దేశ ప్రజల అందరికి సమానమైన హక్కు, ఆత్మగౌరవాన్ని కల్పించిన భారత రాజ్యాంగానికి కేంద్రంలోని బీజేపీ పాలకులు తూట్లు పొడుస్తున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపిందించుకుంటే ఇప్పుడు దేశంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి ఉండేది కాదన్నారు. గురువారం ఖమ్మం జిల్లా, మధిర నియోజవకర్గం, ఎర్రుపాలెం మండలంలోని మామునూర్ గ్రామంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెష్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని, విభజన రాజకీయాలతో దేశంలో రాజకీయం లబ్ధిపొందాలని మతం పేరిట బీజేపీ చేస్తున్న దుశ్చర్యలను వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... దేశంలో పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశ ఫౌరుడే దేశ ప్రజలందరికి ఎదగాలని, దేశ ప్రరజలు మొత్తం ఒక జాతిగా ఎదిగి ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ పడాలన్న మంచి ఉద్దేశ్యంతో ఈ దేశానికి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని అదించిందన్నారు. కానీ అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి లౌకిక వాదాన్ని పక్కన పెట్టి మతం పేరిట ప్రజలను విడగొట్టి, ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యన వైషమ్యాలను పెంచుతూ, రాజకీయ లబ్ధిపొందడానికి రక్తపాతానిఇక బీజేపీ పాలకులు దారి తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ యాత్రకు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరతం పట్టారని, ప్రతి అడుగులో ప్రజలు భాగస్వామ్యం అయ్యారని వెల్లడించారు.

### - ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపిస్తాం...

పీపుల్స్ మార్చి, హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో ప్రజలు ఇచ్చిన ప్రతి ధరఖాస్తు గురించి వచ్చే నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లి సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. విద్య, వైద్యం, ఇండ్లు, ఇంటి స్థలాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగాలు, ఉపాధి, మౌలిక వసతి తదితర సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిష్కరించాలని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో తన గళాన్ని వినిపిస్తానని వెల్లడించారు. ప్రభుత్వం ప్రతి ఏటా ప్రవేశపెట్టేటువంటి రూ. లక్షల కోట్లు బడ్జెట్ ప్రజా సమస్యలు తీర్చేవిగా ఉండాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతానని ప్రకటించారు.

### - మిర్చి రైతులతో ముచ్చటించిన భట్టి

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా మామునూరు గ్రామంలో మిర్చి రైతులతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముచ్చటించారు. మిర్చి పంట పెట్టుబడి దిగుబడి వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెష్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, బొగ్గులు గోవర్ధన్‌రెడ్డి, కడియం శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి, పీసీసీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, అనుములు కృష్ణారావు, మరువతుల మోహన్‌రావు, బండారు రామారావు, రాజీవ్‌గాంధీ తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు



తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తిరుమలాయపాలెం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ డి పుల్లయ్య, పీఎస్ఎస్‌లో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వరాల శ్రీనివాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నారెడ్డి సీతారంరెడ్డి, వైద్య విధాన పరిషత్‌లో వైద్యాధికారి రామారావు, ఐకేపీలో ఏపీఎం అలివేలు మంగ, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి కె అనూష, కేజీబీవిలో ప్రత్యేక అధికారి కె రమాకుమారి, స్దానిక పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి సునీతతో పాటుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా బాధ్యులు, సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్లు, పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్, ఎంపీవో రాజేశ్వరి, ఏపీవో నర్సింహారావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అద్యక్షుడు గుగ్గిళ్ళ అంబేద్కర్, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గోళ్ళ రేణ/క, కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కామేపల్లి, ప్రభాతవార్త:
కామేపల్లిలో 74వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి విశిష్టతను







వివరించి స్వీట్లు పంపిణీచేశారు. తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దార్ కోట రవికుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి, గ్రంధాలయంలో గ్రంథ పాలకురాలు ఎస్. లలితకుమారి, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, స్వామి వివేకానందా సెంటర్‌లో గిరిజన మోర్చా రాష్ట్ర భూసంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, హరినవాడ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, గోపాలపురం పాఠశాలలో హెచ్ఎం మస్తాన్, ఆర్‌కెపురం పాఠశాలలో హెచ్ఎం రత్నకిరణ్, పీహెచ్‌సీలో డాక్టర్ నెల్లూరి చందన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఎంపిపి బానోత్ సునీతరాందాస్, జడ్‌పిటిసి బానోత్ వెంకటప్రవీణ్ కుమార్ నాయక్, వైఎస్ ఎంపిపి అజ్మీరా విజయలక్ష్మిరాజు నాయక్, ఎంపీవో జీవిఎస్, ఏపీవో ఎ. శ్రీరాణి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, సొసైటీచైర్మన్ తీర్దాల చిదంబరరావు, ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు, కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్, హట్కర్ పార్వతి, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, కాంట్రాక్టర్ రామళ్ల రామ్మూర్తి, రాజకీయ పక్షాల నాయకులు భూక్యా శ్రీనునాయక్, సీనియర్ నాయకులు దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, భూక్యా లాలునాయక్, కొర్ర రాములు, వార్డు సభ్యులు కన్నమాల వెంకన్న, రాయల లక్ష్మయ్య, గండమాల చందర్‌రావు, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా విశిష్ట సేవలు అందించిన వైద్యసిబ్బందికి డాక్టర్ చందన ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ప్రశంస పత్రాలను అందజేశారు.

# జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



ముదిగొండ, జనవరి 26, ప్రభాతవార్త :
నిరంతరం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉంటున్న జర్నలిస్టులపై అణిచిత వ్యాఖ్యాలు చేస్తూ ఫోన్లో ద్వారా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై గురువారం స్దానిక పోలీస్ స్టేషన్‌లో మండల జర్నలిస్టుల ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ముత్తారం గ్రామ పంచాయితీలో ఉన్న ప్రజా సమస్యలపై ఈ నెల 23న దినపత్రికలో ప్రచురించిన విషయం విధితమే.... ఈ వార్తకి ఎటువంటి సంబందం లేని వనం వారి కృష్ణాపురం గ్రామానికి చెందిన మల్లెల అజయ్ అనే వ్యక్తి దినపత్రిక మండల రిపోర్టర్ ఆవుల రామారావుకి పోన్ చేసి పోన్‌లో అవమానకరంగా దుర్భాషల ాడిన మల్లెల అజయ్‌పై కేసు నమోదు చేయాలని ఇదే దూరంలో మరో వ్యక్తి వాసుదేవరావు దిశా రిపోర్టర్‌ను పోన్లో బెదిరించాడని వీరి ఇరువురుపై సుప్రీంకోర్డు గైడెన్స్ ప్రకారం విలేకరుల బెదిరించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్దానిక రిపోర్టర్లు ముదిగొండ ఎస్సై తోట నాగరాజునీ కలసి పిర్యాదులను అందజేశారు.

**- జర్నలిస్టులను బెదిరిస్తే కఠిన చర్యలు : ఎస్సై**

జర్నలిస్టులు వృత్తిపరంగా వార్తల రాసుకునే హక్కులున్నాయని, సమాజంలో నాలుగో స్ధంభమైన జర్నలిస్టులు సమాజహితం కోసం రాసి వార్తలను స్వాగతించాలని ఎస్సై తోట నాగరాజు గురువారం పేర్కొన్నారు. స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికితీయడంతో పాటు నిజాలను నిర్బయంగా రాయటం, ప్రశ్నించేతత్వం ప్రతి జర్నలిస్టులకి ఉండాలన్నారు. జర్నలిస్టులను బెదిరించరాదని మండలంలో ఎవరైనా జర్నలిస్టులను బెదిరిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తోట నాగరాజు హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన జర్నలిస్టుల లక్ష్మణన . ఎన్‌వీ రమణ , కృష్ణకాంత్ , ఉప్పు కోటేశ్వరరావు వెంకటకృష్ణ , వరప్రసాద్ అప్పారావు , గడ్డం వెంకట్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:
సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేటకు చెందిన కామిశెట్టి రంగారావు, ముదువు సరోజిని ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి స్వగృహాలకు వెళ్లి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పట్టణంలోని తోట వెంకట్రావు వీధికి చెందిన మోటార్ మెకానిక్ కందుకూరి వేణుగోపాల్ ఆకస్మికంగా గురువారం మృతిచెందగా ఆయన పార్థీవ దేహాన్ని సండ్ర వెంకట వీరయ్య సందర్శించి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో సండ్రతో పాటు డీసీసీబీ డైరెక్టర్ , సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు దేవరపల్లి ప్రవీణ్, అద్దంకి అనీల్, టీఆర్ఎస్ మండల నాయకులు దొడ్డా శంకర్‌రావు, మోరంపూడి ప్రసాద్, కలినేని వెంకటేశ్వరరావు, వినుకొండ వెంకట రామారావు, మాధురి మధు, కరాటే పిచ్చయ్య, గరిమెళ్ల లక్ష్మీబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వైరా, జనవరి26, ప్రభాతవార్త:
74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థిని, విద్యార్ధులకు కబడ్డీ, రన్నింగ్, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, బస్తాలు, ఆట, కప్పగంతులు, కుర్చీలు తదితర పోటీలు తరగతుల వారీగా గర్ల్స్‌కు, బాయ్స్‌కు నిర్వహించారు. గెలిచిన వారందరికీ దాదాపు 140 ప్రైజ్‌లు అన్నీ స్టీల్ ఐటమ్స్ దాదాపు 6500 ప్లేట్స్, బాక్స్‌లు ధాతలు సహాయంతో అందించడం జరిగింది. పూర్వ విద్యార్ధులు షేక్ రఫీ, జానయ్య ద్వారా దాదాపు రూ.5వేలు, శీలం శ్రీనివాసరెడ్డి రూ.1000లు, పాఠశాల నుండి కొంత అందించారు. ఈ కార్యక్రమంలో ధాతలు జానిమియా, శీలం శ్రీనివాసరెడినడ, ఏఈవో సైదులు, గ్రామ సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్, ఎస్ఎంసి సభ్యులు, పెద్దలు, పూర్వ విద్యార్ధులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడులు

కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త
పేరువంచ గ్రామంలో నారాయణపురం రోడ్డు నందు గురువారం ఉదయం కోడిపందాలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్‌లు స్థావరంపై దాడులు నిర్వహించి, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ. 5400ల నగదు, 3 ద్విచక్ర వాహనాలు, ఒక కోడిపుంజు, ఒక కత్తిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసి మొత్తం 11 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీస్‌లు తెలిపారు.

# ఉత్తమ సేవలకు అవార్డులు





అన్నపురెడ్డిపల్లి, జనవరి 26, ప్రభాతవార్త
మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. తహశీల్‌దార్ కార్యాలయం నందు తహశీల్‌దార్ భద్రకాళి, స్థానిక పోలీస్‌స్టేషన్ నందు యస్.ఐ విజయ, వ్యవసాయాధికారి కార్యాలయంతో పాటు మండలంలోని పంచాయతీ కార్యాలయాలలో, వివిధ ప్రభుత్వ, ప్రవేటువిధ్యాలయాలు, కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ చేసి మితాయిలు పంపిణీ చేశారు. మండలంలో ఉత్తమసేవలందించిన పలువురు అధికారులకు జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ అవార్డులను ప్రధానం చేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# కండక్టర్ బాలస్వామిని సన్మానించిన ఆర్టీసీ డిఎం



సత్తుపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:
సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. బాలస్వామి గత నెల 24, 25వ తేదీలలో కోయంబత్తూర్‌లో జరిగిన నేషనల్ కరాటే చాంపియన్‌షిఫ్‌లో విజేతగా నిలిచి 03 సిల్వర్ మెడల్స్ గెలిచి గెలుపొందిన సందర్భంగా డిఎం యు. రాజ్యలక్ష్మి గురువారం సన్మానించడం జరిగింది. కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా 1995వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ప్రతి టోర్నమెంట్‌లో పాల్గొని బాలస్వామి మెడల్స్ సాధించడం డిపోకు గర్వకారణమని డిఎం కొనియడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఎ.ఎంఎఫ్. నారాయణ, ఎస్ఎం గడ్డం శ్రీను, వెల్ఫేర్ కమిటీ కిరణ్‌బాబు, రేణుక , సుబ్బారావు, విజయ్ కుమార్, డీకే మూర్తి ,ఆనందరావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.




## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నేతలు

భద్రాచలం ప్రభాతవార్త:

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శ నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్‌బాబు ఆంధ్రప్రదేశ్‌లో రేపటినుండి చేపట్టనున్న యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు తాతా మాధవిలత ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు సారపాకలోని ముత్యాలమ్మ వారి గుడి నుండి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి పాదాల చెంతవరకు పాదయాత్రగా రావడం జరిగింది. వీరికి భద్రాచలం తెలుగుదేశం పార్టీ నుండి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజీమ్, ఖమ్మంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం స్వాగతం పలికి వారతోపాటు కలిసి శ్రీరామచంద్రస్వామిని దర్శించుకుని లోకేష్‌బాబు పాదయాత్ర విజయవంతం అవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జగన్ పాలన అంతమవాలని పినపాక నియోజకవర్గం, భద్రాచలం నియోజకవర్గం నాయకులు నారా లోకేష్‌బాబు నారావారి కుటుంబ సభ్యుల పేరు మీద పూజలు నిర్వహించి పాదయాత్ర సక్సెస్ అవ్వాలని ఆ శ్రీరామచంద్రుని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటు నరసరావు, సింగమనేని శ్రీనివాస్, ఇంజన్ శీను, పసునూరి కృష్ణ, సీతమ్మ, రామారావు, శ్రీదేవి, ధర్మరాజులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తండి

భద్రాచలం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు గౌరవ వేతనం రూ.3వేలు చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గౌరవ వేతనం చెల్లించాలని అదేవిధంగా ప్రతి విద్యార్థికి రూ.25వేలు చెల్లించాలని, అదేవిధంగా కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని కోరుతూ సమస్యలపై భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యకు మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్ల సాయికుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు రాజేశ్వరి, అలివేలు, మంగ రమాదేవి, సావిత్రి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఉద్యోగులకు కలెక్టరేట్‌లో పురస్కారాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు కొత్తగూడెంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్కరించి అవార్డుల ప్రధానం చేశారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న ఎస్.మంగమ్మకు ఉత్తమ స్టాఫ్ నర్సుగా అవార్డును జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్ .జీ, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు చేతులమీదుగా అందించారు. అలాగే మండలంలోని లచ్చిగూడెం, దుమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉత్తమ సేవలందించిన గ్రామపంచాయతీ కార్యదర్శులైన రంజిత్‌కుమార్, సందీప్‌లకు అవార్డుల ప్రధానం చేశారు. రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్న వీరిని పలువురు అధికారులు, సహచర సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీనాయకులు అభినందించారు.

# భద్రాద్రి డివిజన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం,ప్రభాతవార్త :

భద్రాచలం డివిజన్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,రాజకీయ పార్టీలు, ఆటో యూనియన్ సంఘాలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ



పథకతాన్ని ఆవిష్కరించారు. మిఠాయిలు పంచిపెట్టారు. భద్రాచలం పట్టణంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు అంబురాన్ని అంటాయి. ముందుగా ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఏ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు భద్రాచలం ఐటిడిఏ ద్వారా విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని, తత్ఫలితంగా గిరిజన వికాసం సాధ్యపడుతుందని, గిరిజనులకు విద్య, వైద్య, వ్యవసాయం, సాగునీరు, త్రాగునీరు, ఇంజనీరింగ్, మౌళిక వసతులు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో అనేక అవకాశాలు కల్పించి గిరిజన అభివృద్ధ్యే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, మొబైల్ కోర్ట్ జడ్జీ



సీ.హెచ్.వెంకటేశ్వర్లు, ఏవీ భీం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

**-వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో**

వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకహల్ ట్రైబల్ సొసైటీ అనాధల ఆశ్రమంలోని పిల్లలకు స్వీట్స్, బిస్కెట్ ప్యాకెట్‌లతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.శ్రీనివాస్, రేపాక శ్రీనివాస్, నాళ్ల సాయిచంద్, సునీల్, కంభంపాటి సురేస్‌ఖుమార్ తదితరులు పాల్గొన్నారు.

**-ఆల్‌పెన్షనర్స్ ఆధ్వర్యంలో**

ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి



నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, వై.మంగయ్య, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**-టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో**

భద్రాచలం పట్టణంలోని టిఎన్‌జీవోస్ కార్యాలయంలో ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీనివాస్, సాధిక్‌పాషా, నరసింహారావు, అనిల్‌కుమార్, బాలకృష్ణ, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

**-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**

భద్రాచలం పట్టణంలోని రామాలయం సెంటర్ నందు గల చప్టా దిగువ వద్ద మహాత్మగాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ళ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సురేష్‌కుమార్, రౌతుల కృష్ణ, ఫణీంద్ర, వుడతా వెంకన్న, నాళ్ళ సాయి, అచ్యుతరావు, రమేష్,



రేపాక శ్రీనివాస్, నాళ్ల సాయిచంద్, శ్రీరామ్‌సునీల్, తదితరులు పాల్గొన్నారు.

**-బిజేపీ యువమోర్చా, ఏబీవీపీ ఆధ్వర్యంలో**

బిజేపీ యువ మోర్చా, ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాల ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, మణికంఠ,సాయిప్రసాద్, కిరణ్,ప్రకాష్, తరుణ్, పవన్‌సాయి, సత్య, అన్నం సాయిలక్ష్మణ్, బాలాజీ,సాయి తదితరులు పాల్గొన్నారు.

**-దుమ్ముగూడెంలో మండలంలో**

దుమ్ముగూడెం మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పలు కార్యాలయాలు, గ్రామాలలో, వివిధ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో చంద్రమౌళి పోలీసు స్టేషన్ వద్ద సీ.ఐ దోమల రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం,



నర్సాపురం పీహెచ్‌సీలలో వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వపాఠశాలలు, బ్యాంకుల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బిఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అద్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

**-బూర్గంపహాడ్ మండలంలో**

గణతంత్ర దినోత్సవంసందర్భంగా మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని



తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీసుస్టేషన్, మార్కెట్ యార్డ్‌లతో పాటు పలు ప్రభుత్వపాఠశాలలో ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శాంతివిద్యానికేతన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో న్యూసెంచరీ హై స్కూల్‌లో గణతంత్ర వేడుకలు సందర్భంగా పలువురు విద్యార్థిని, విద్యార్థులతో జాతీయ నాయకుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్‌లైక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నందు విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. సారపాక ప్రగతి హై స్కూల్ నందు కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగానిర్వహించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా జడ్పీటీసీ కామిరెడ్డిశ్రీలత ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ .. క్రమశిక్షణను విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,



విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సారపాకలోనే బ్రిలియంట్ హై స్కూల్ నందు కరస్పాండెంట్ బిఎన్‌ఆర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. మండల కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*మధిర,జనవరి26 ప్రభాతవార్త*

74వ గణతంత్ర వేడుకలను డివిజన్ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పతాకావిష్కరణ వేడుకగా జరుపుకున్నారు. శాసనసభ్యుని క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క అధికారులు,ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణుల సమక్ష్యంలో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ అంబటి రమాదేవి,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు,జూనియర్‌సివిల్ జడ్జికోర్టులో జడ్జి డి.ధీరజ్‌కుమార్, మధిరసర్కిల్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పట్టణ ఎస్‌ఐ సోమ సతీష్ కుమార్,మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వై.విజయభాస్కర్‌రెడ్డి, ప్రభుత్వ సివిల్ ఆసుప త్రిలో డా.అనిల్‌కుమార్, ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్‌లో సిఐ.నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎడిఎ కొంగరవెంకటేశ్వరరావు, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ విజయలక్ష్మి, ఎన్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఎడిఇ అనురాధ, మాటూరుపేటపిహెచ్‌సిలో డా.వెంకటేష్, రైల్వేజిఆర్‌పి అవుట్‌పోస్ట్‌లో హెచ్‌సి. ఎస్.వేణుగోపాల్‌రెడ్డి,ఎఎంసిలో ప్రత్యేకశ్రేణికార్యదర్శి చౌదారెడ్డి తదితరులు పతాకావిష్కరణల్లో పాల్గొన్నారు.: భరత్, ఎస్‌విఆర్, జూనియర్, డిగ్రి, బిఇడి కళాశాలల్లో అధినేత శీలం వెంకటరెడ్డి,, శ్రీనిధి జూనియర్,డిగ్రీకళాశాలల్లో డైరెక్టర్లు బి.అంజన్ బాబు, అనిల్‌కుమార్ నెహ్రూ, సుశీలడిగ్రి, పిజి కళాశాలు, బిఎడ్,డిఇడి కళాశాలల్లో కరస్పాండెంట్ కరివేదవెంకటేశ్వరరావు, మిలీనియం హైస్కూల్‌లో అధ్యక్షుడు బూసా కోటేశ్వరరావు,శ్రీనిధిటెక్నోలో డైరెక్టర్ అంజన్ బాబు, నారాయణటెక్నోలో అధినేత భోనగిరి నారాయణ, భరత్‌టెక్నోలో అధినేత శీలంవెం కటరెడ్డి ఆధ్వర్యంలో జాతీయపతాకావిష్కరణలు చేసారు. ఆర్యవైశ్యకల్యాణ మండపంలో ప్రధానకార్యదర్శి నాళ్ళశ్రీనివాసరావు అధ్వర్యంలో మాజీ అధ్యక్షుడు ఇరుకుళ్ళ లక్ష్మీనర్సింహారావు పతాకావి ష్కరణ చేసారు. టిడిపి డివిజన్‌కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాధం, తెరాస పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సూరంశెట్టికిశోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాలరమణ,మధిర ఎస్సీకాలనీలో మాజీమున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకనాగరాణిసుధాకర్ పతాకావిష్కరణ చేసారు. పట్టణంలో, మండల పరిధిలోని పలుప్రాంతాల్లో గ్రామపంచాయితీ, సొసైటీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో త్రివర్ణపతాకావిష్కరణలు చేసారు.




## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త :*



పెద్దబీరవల్లిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తాళ్లూరి ప్రదీప్ కుమార్ తన సోదరుడు దుర్గా నరేష్ జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు అందించారు. 2021-22 విద్యా సంవత్సరంలో ఒకటి నుండి5 5తరగతుల విద్యార్థులకు తరగతికి ఒక్కొక్కరికి రూ. వెఇచయ్యి చొప్పున , రూ. 300లు విలువ చేసే వివిధ రకాల బోధన అభ్యసన సామాగ్రిని అందించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ళ పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, ఎస్ఎంసీ ఛైర్మన్ గంగదేవల నర్సింహారావు, గ్రామ పెద్దలు యనమద్ది సత్యనారాయణ, తాళ్ళూరి కోటేశ్వరరావు, ఆళ్ళ హన్మతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, మండెపూడి నరేష్, వల్లంకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*





తల్లాడలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యాలయం వద్ద పొట్టేటి సంధ్యారాణి, తహశీల్దార్ కార్యాలయం వద్ద శ్రీలత, ఎంపిడిఓ కార్యాలయం వద్ద రవీంద్రారెడ్డి, స్టేషన్ వద్ద సురేష్, గ్రంథాలయం వద్ద రామకృష్ణ, సొసైటీ వద్ద సీఈఓ నాగబాబు, ట్రాన్స్‌కో ఏడిఈ కార్యాలయం వద్ద ఖాదర్‌బాబా, పిహెచ్‌సి వద్ద డాక్టర్ రత్నమనోహర్ , అన్నారుగూడెంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం మాదినేని నరసింహారావు, జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, ఏఓ ఎండి. తాజుద్దీన్, సొసైటీ ఛైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎదనూతల సువర్ణ ఉమా, డి. వెంకటలాల్, దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, రాయల తిరుమలయ్య, షేక్ ఈసుబ్, గుండ్ల వెంకటేశ్వర్లు, రేగళ్ళ సత్యం, డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, పెరిక నాగేశ్వరరావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*బోనకల్, జనవరి 26, ప్రభాతవార్త :*



పలు కార్యాలయాల్లో గురువా రం జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, తహాశీల్దార్ కార్యాలయంలో సంగు శ్వేతా, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కవిత, ప్రభుత్వ ఆస్పత్రిలో డా॥ వి స్రవంతి, విద్యుత్ కేంద్రంలో ఏఈ ఉమా మహేశ్వరరావు, ఇరిగేషన్ కార్యాలయంలో డీఈ పబ్బతి శ్రీనివాసరావు, బోనకల్ పంచాయితీ కార్యాలయం దామాల కిరణ్, పంచాయితీ కార్యదర్శులు స్ధానిక సొసైటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ చావా వెంకటేశ్వరరావు, ఛైర్మన్‌లు జెండా ఆవిష్కరణ చేసి, అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబు, వైస్ ఎంపీపీ జి రమేష్, ఎంపీవో సుబ్రహ్మణ్యశాస్త్రీ, ఆర్‌ఐలు లక్ష్మణ్, సత్యనారాయణ, ఏపీవో బసవోజు క్రిష్ణకుమారి, ఇరిగేషన్, రెవిన్యూ పరిషత్ విద్యా శాఖ పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*సత్తుపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:*





74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలు ఎగురవేసి విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గంగారం సాయిస్ఫూర్తి డీఏవి స్కూల్‌లో ఇండియా పేరు వచ్చే విధంగా చేసిన మానవహారం పలువురిని ఆకట్టుకున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడీఓ కార్యాలయంలో సీహెచ్ సుభాషిణి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె. సుజాత , మున్సిపల్ ఛైర్మన్

కూసంపూడి మహేష్, అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో డిఎం తనూజా, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయంలో అధికారి లక్ష్మీనారాయణ, పోలీస్ స్టేషన్‌లో సీఐ. టి. కరుణాకర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వెంకటేష్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ప్రభాకర్‌రావు, సబ్ జైలులో జైలర్ హన్మంతరావు, ఆర్‌ఎంబీ కార్యాలయంలో ఇఇ హేమలత, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, రేంజ్ కార్యాలయంలో రేంజర్ వెంకటేశ్వర్లు, సింగరేణి లోని జేవీఆర్, కిష్టారం ఓసీలలో ప్రాజెక్టు అధికారలు ఎ స్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు, రవాణా ప్రాంతీయ కార్యాలయంలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, మండల పరిధిలోని బి. గంగారం గిరిజన బెటాలియన్‌లో కమాండెంట్ సయ్యద్ జమీల్‌పాషా, గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మరియు డీఏవీ స్కూల్‌లో డైరెక్టర్ సిహెచ్ విజయ్ కమార్‌లు మువ్వన్నెల జెండాలను ఎగురవేయడం జరిగింది. అదే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె. రఫి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంబాని చంద్రశేఖర్, బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు బి. శ్రీనివాసరావు, ఎ న్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు బొంతు శ్రీనివాసరావులు మువ్వన్నెల జెండాలను ఎగురవేయగా, ఆయా పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడకు ప్రశంసాపత్రాలు

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలో నాలుగు శాఖలకు చెందిన అధికారులకు



ప్రశంసాపత్రాలు లభించాయి. తహశీల్దార్ గంటా శ్రీలత, అటవీశాఖ రేంజర్ కె. అరవింద్, ఎఎన్ఎం జ్యోతి, తెలగారం పంచాయితీ సర్పంచ్ తేలూరి కృష్ణయ్య, కార్యదర్శి పడాల నరేంద్రలకు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2019 అక్టోబర్ నెలలో తహశీల్దార్‌గా శ్రీలత బాథ్యతలు స్వీకరించారు. అరవింద్ కూడా గత మూడు సంవత్సరాల నుండి రేంజర్‌గా పనిచేస్తున్నారు. తెలగారం గ్రామపంచాయితీ అభివృద్ధిలో ఆదర్శంగా నిలవడంతో పాటు గ్రామంలోని రహదారులన్నీ, సీసీ రోడ్లతో కళకళలాడుతున్నాయి. గ్రామంలో పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం అందంగా తీర్చిదిద్దడంలో అవార్డు దక్కిందని డిఎల్‌పిఓ వాసిరెడ్డి ప్రభాకరరావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటీసీ దిరిశాల ప్రమీల, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సీహెచ్ఓ జి.భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, మాజీ సర్పంచ్ మువ్వా మురళీధరరావు, దిరిశాల దాసూరావు, కేతినేని చలపతి తదితరులు అభినందనలు తెలిపారు.

## ధ్వజస్థంభానికి పూజలు-ఊరేగింపు

*మధిర,జనవరి26ప్రభాతవార్త*



మధిర పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీమృత్యుంజయ స్వామివారి ఆలయ పునర్నిమాణంలో బాగంగా ఏర్పాటు చేయనున్న ధ్వజస్థంబాన్ని ప్రత్యేకపూజల అనంతరం ఊరేగింపుగా ఆలయానికి తరలించారు. మండల పరిధిలోని ఆత్కూరుగ్రామంలో ఉన్న ధ్వజస్థంబానికి అలయఛైర్మన్‌వంకాయలపాటినాగేశ్వరరావు, ఆలయధర్మకర్తలు,దాతతో కలిసి ప్రత్యేకపూజలను ఆలయప్రధాన అర్చకులు రాయప్రోలు వెంకటసత్యనారాయణశర్మ, నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో ఉంచి ప్రధానవీధిమీదుగా పట్టణంలో ఊరేగింపునిర్వహించి ఆలయానికి చేర్చారు. కాగా ఆలయంలో ఫిబ్రవరి 1నుండి 5వరకు ఆలయంలో నూతనంగా నిర్మించిన ఉపాలయాలతో పాటు నందీప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలకు సంబందించి ప్రత్యేక హోమాలు,పూజలు నిర్వహించనున్నారు. 5న ప్రతిష్ఠాపనలతో పాటు మహాఅన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

## మున్సిపల్‌సిబ్బందికి కిట్‌ల పంపిణీ

*మధిర,జనవరి26ప్రభాతవార్త*



మున్సిపాలిటీ సిబ్బందికి యూనిఫాంలను,కిట్‌లను మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోక లతజయాకర్ అందచేసారు. జాతీయపతాకావిష్కరణ అనంతరం కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో పంపిణీని చేపట్టారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలత, కౌన్సిలర్‌లు,వైవి. అప్పారావు,ఇక్బాల్,మాధవి,మాధురి,నాగసులోచన, మేనేజర్ రవీందర్ కుమార్, ఆర్‌ఐ కందుకూరిరాము,సిబ్బంది ఉన్నారు.

### వృద్ధులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ

**సత్తుపల్లి,:** గంగారం గ్రామంలో వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి ఇంచార్జి గద్దల సుబ్బారావు సహాయ, సహకారాలతో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వైఆర్‌టీపీ మండల అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరరావు, పద్మ, జమున, సుక్కమ్మ, భారతి, కమల, రజని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాల్లో వేడుకలు

**సత్తుపల్లి:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మడలంలోని గంగారం, పాకలగూడెం, బేతుపల్లి, కొత్తూరు, గౌరిగూడెం, కాకర్లపల్లి, బుగ్గపాడు సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, దుగ్గిరాలవాణి, పాకాలాటి శ్రీనివాసరావు, మందపాటి ముత్తారెడ్డి,ఒగ్గు విజలక్ష్మి శ్రీనివాసరెడ్డి, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావులు పలువురు సర్పంచ్‌లు ఆయా గ్రామాలలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.




# రేగా యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ రేగా యూత్ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇల్లెందు క్రాస్‌రోడ్ నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ జరిగింది. సుమారు 200 బైక్‌లు, 30 కార్లు ర్యాలీలో పాల్గొన్నాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, విప్ రేగా కాంతారావు బుల్లెట్ బండిపై ముందుభాగంలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేగా యూత్ ఇంచార్జి పోతురాజు రవి, జక్కం సందీప్, ఆలీ బేగ్, షారూఖ్, సునారీ సునీల్, డీజే నవీన్, చిట్టి సాయి, శివ, పవన్, అఫ్రోజ్, కుమార్, వెంకటేష్, జోషి, సాయిప్రభ, సునీల్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:



జిల్లాకేంద్రంలోని రైటర్‌బస్తీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ కానిస్టేబుల్‌గా అవార్డును అందుకున్న నాగేశ్వరరావు

కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో పనిచేస్తున్న కోయచెలక గ్రామానికి చెందిన కానిస్టేబుల్ అమరం నాగేశ్వరరావుకు ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా అందించారు.

## రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలుపర్చడమే బీఎస్పీ లక్ష్యం

కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:



భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తిస్థాయిలో అమలు పర్చడమే బీఎస్పీ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక, ఆదేశిక సూత్రాలతో సమాన హక్కులను, రాజ్యాంగ ఫలాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్, కేతిని కుమారి, బంగారమ్మ, సరోజ, మార్తమ్మలు పాల్గొన్నారు.



## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:



స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్థవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, ట్రాలీ అడ్డాలు, సీపీఐ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, రత్నకుమారి, బానోత్ గోవిందు, భూక్యా శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గద్దె దిగేదాకా పోరాడుతామని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు హెచ్చరించాయి. గురువారం కొత్తగూడెంలో సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, గుమ్మడి నర్సయ్య, మధు, వై.శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి మోటార్ సైకిల్, ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వాంకుడోత్ కోబల్, సురేందర్, కల్లూరు కిషోర్, కంగాల కన్నయ్య, గంగాల కన్నయ్య, గొర్ల రాములు పాల్గొన్నారు.



## మాలమహానాడు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:



రామవరంలోని మాలమహానాడు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరావు, జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్‌లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం లీగల్, జనవరి 26 - ప్రభాతవార్త:



జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో జడ్జిలు శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, కార్యవర్గ సభ్యులు భాగం మాధవరావు, మహ్మద్ సాధిక్‌పాషా, కన్నెగంటి శ్రీధర్, గాదె సునంద, ఏపూరి బాబురావు, సీనియర్ న్యాయవాదులు బొల్లెపల్లి లక్ష్మీనారాయణ తదితరలు పాల్గొన్నారు.

## మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ


కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:

రామవరంలోని మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, శంకర్, బొంకూరి పోశం, కొత్తూరు మదనయ్య, సంజీవరావు, సావాటి స్వామి, బరపికుమార్, ఇల్లెందు పోచయ్య, మద్దికుంట గణేష్, మన్యంపెల్లి మోహన్, గంగారపు శంకర్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

పాల్వంచ, జనవరి 26 - ప్రభాతవార్త:



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణం రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాంద్‌పాషా, జలీల్, పైడిపల్లి మనోహర్, బీఎన్ చారీ, బత్తుల వెంకటేశ్వర్‌రావు, శెట్టిపల్లి వెంకట్, శ్రీకాంత్ నాయక్, బాలు నాయక్, కొండా వెంకన్న, కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం క్రైం, జనవరి 26 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీ వినీత్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలంతా నేడు స్వేచ్ఛా వాయువులను ఆస్వాదిస్తూ 74వ గణతంత్ర దినోత్సవాన్ని





జరుపుకుంటున్నామని, వారిని ఎప్పుడూ మనం స్మరించుకోవాలని, వారి త్యాగఫలం ద్వారా మనం ఈ రోజు ఎంతో స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని, వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అక్షాంశ యాదవ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, డీసీఆర్‌బీ



డీఎస్పీ నందీరాం, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, కార్యాల య ఏవో వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఎస్‌బీ , డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా జెండా పండుగ

చుంచుపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గోవింద ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జెండా పండుగను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనమా శ్రీలక్ష్మీ, ఎంపీటీసీ బానోత్ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి బాబురావు, కో ఆప్షన్ మెంబర్ వాసిరెడ్డి మురళి, జకర్యా, వార్డు మెంబర్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :



మండల పరిధిలోని గుట్టగూడెంలో రామాలయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు హాజరై ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు. ధ్వజస్తంభానికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులు, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన్ను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. చాపరాలపల్లి, తాళ్లపాయ, మాధారం సర్పంచ్‌లు సుజాత, బైటి రాజేష్, వాడే నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

సుజాతనగర్, జనవరి 26 - ప్రభాతవార్త: మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటలక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పందుగ తిరుపతిరావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆనాటి దేశం కోసం పాటుపడిన మహనీయులు చేసిన పోరాటాల్లో త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎంపీపీ విజయలక్ష్మీ, సర్పంచ్ సీకా కృష్ణవేణి, పశువైద్యాధికారి నాగులు, విద్యుత్‌శాఖ ఏఈ కిషన్, హెచ్‌ఎం మెరుగుశ్రీనివాసరావు, పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

చుంచుపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాదావత్‌శాంతి అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో రమేష్, కో ఆప్షన్ మెంబర్ , భద్రం, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త : కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ములకలపల్లి మండల కేంద్రంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన తాండ్ర ప్రభాకర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి, ఎంపీటీసీ శెనగపాటి మోహరామణి, ఓబీసీ మండల అధ్యక్షులు పుప్పాల హనుమంతు, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ.అంజుమ్, జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి అనుమోలు నర్సింహారావు, అశ్వారావుపేట యూత్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మేడిశెట్టి సూరయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, తిమ్మంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ్రు రవి, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోయం నాగరాజు, మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోడో యాత్ర ప్రారంభం

ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త : ములకలపల్లిలో ఏఐసీసీ, పీసీసీ, సీఎల్పీ, డీసీసీ ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడోయాత్రను ముందుగా టీపీసీసీ మెంబర్, జడ్పీటీసీ సున్నం నాగమణి పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రం, కేంద్రంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రైతురుణమాఫీ ఏకకాలంలో రద్దు చేస్తామని, పోడు భూముల సాగుదారులకు హక్కుపత్రాలు, ఇస్తామని కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గడపగడపకూ జోడోయాత్రను నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ.అంజుమ్, అశ్వారావుపేట యూత్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, అచ్చన వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి అనుమోలు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించారు. రైటర్‌బస్తీలోని కాంగ్రెస్ కార్యాలయం, బూడిదగడ్డ, రుద్రంపూర్ సెంటర్, చుంచుపల్లి కోటి సెంటర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఎడవల్లి ఆధ్వర్యంలో గొల్లగూడెంలో ఓడో యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, సిరంగి శ్రీను, కొప్పుల రమేష్, జలీల్, డేవిడ్ రాజు, కోటి, రాజు, అక్బర్, కాలం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పాల్వంచ, జనవరి 26 - ప్రభాతవార్త: పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఈలు సత్య నారాయణ, జీవీ ధర్మా రావు పి.కృష్ణ, రామా రావు, మోక్షవీర్, వరప్రసాద్, ఎస్పీ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జంగయ్య, సీఐలు కృష్ణయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం

జూలూరుపాడు, జనవరి 26 - ప్రభాతవార్త:



మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సోదరుడు మునగాల సాయికిరణ్ బ్రెయిన్ సర్జరీ వైద్య ఖర్చులనిమిత్తం జూలూరుపాడు మండల ఆర్యవైశ్య సంఘం, ఇతర దాతల నుంచి విరాళంగా సేకరించిన రూ.80 వేలు నగదును మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రసాదరావు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తొండపు సుబ్బారావు, ఉడత పూర్ణచంద్రరావు, కొదుమూరి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

జూలూరుపాడు, జనవరి 26 - ప్రభాతవార్త: జూలూరుపాడు మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌వో లూథర్ విల్సన్, సర్కిల్ కార్యాలయంలో సీఐ వసంతకుమార్, ఎస్‌బీఐ కార్యాలయంలో ఎఫ్‌వో శేఖర్, కేజీబీవీలో పద్మజాలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, పొన్నెకంటి సతీష్‌కుమార్, మంగీలాల్ నాయక్, బొడ్డు కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-అందరూ వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి**

**-అన్ని మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి**

**-పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి26 :* ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ ఆవరణంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. అన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు పార్టీని బలోపేతం కోసం సైనికుల్లా ముందుకు నడవాలన్నారు. ప్రతి కార్యకర్త ఏం పనిచేసిన ప్రజలకు మేలు జరగాలని, ప్రజల్లో నమ్మకం పొందాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపునకు సిద్ధంగా ఉండాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ వ్యూహాత్మకంగా అడుగులు వేయాలన్నారు. ఇప్పటికే పినపాక నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని, రాష్ట్రంలోనే పినపాకను అభివృద్దిలో అగ్రభాగాన నిలబెడుతానన్నారు. అన్ని మండలాల్లో బూత్ కమిటీల ఇంఛార్జీలు శక్తి వంచన లేకుండా శ్రమించాలన్నారు. ప్రతి మండలంలో వచ్చే నెలల్లో బూత్‌ల వారిగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండల ఇంఛార్జీలు రానున్న ఎన్నికల్లో ఆయా మండలాల్లో అత్యధిక మెజార్టీని తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో అందరిని కలుపుకుని పనిచేయాలని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, మనం చేసే పని విధానంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగుపెట్టాలన్నారు. పినపాక నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలన్నారు. అన్నింటా కార్యకర్తలే పార్టీకి పునాది అనే విషయం పర్చిపోవద్దన్నారు. ప్రతి గ్రామంలో బూత్‌ల వారిగా ఇంచార్జీలు వారి పని చేయాలన్నారు.అనంతరం విప్ రేగా పార్టీ డోర్, మోటార్ సైకిల్ స్టిక్కర్లను ఆవిష్కరించి అందజేశారు.ఈ సమావేశంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



*పినపాక ప్రభాతవార్త:* మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయలలో, పాఠశాలలో, పలు పార్టీ కార్యాలయాలలో గురువారం ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉషాశారదా జెండా ఆవిష్కరించి, మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షులు రవిశేఖర్‌వర్మ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కావ్య, ఇ.బయ్యారం రేంజ్ అధికారిని తేజస్వి, గ్రామపంచాయతీ సర్పంచులు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ ఎండా ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఆవిష్కరించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ, తహసిల్దార్ ఉషాతో మాట్లాడుతూ.. అతిపెద్ద రాజ్యాంగ నిర్మాణం చేసుకుని ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఉంటూ దేశ స్వాతంత్రం సంపాదించుకుని రాజ్యాంగాన్ని నిర్మించుకున 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దాట్ల సుభద్రాదేవి వాసుబాబు, స్థానిక ఏడూల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజగోపాల్, సబ్ ఇన్స్పెక్టర్ టివిఆర్ సూరి, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గోగ్గాల నాగేశ్వరావు, కోరం రజిని, ఎంపీటీసీలు చితపంటి సత్యం, కాయం శేఖర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిలో సింగరేణి భూమిక కీలకం

**- మణుగూరు ఏరియా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం జి. వెంకటేశ్వర్‌రెడ్డి**

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి26 :* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జీఎం జి. వెంకటేశ్వర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సింగరేణి సంస్థ భూమిక కీలకమైందన్నారు. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యమని, ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలనే కాక అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టికృషితో అధిగమించాలన్నారు. ముఖ్యంగా యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో మణుగూరు ఏరియాపై ఎంతో నమ్మకం ఉందని, ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసిన నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడం ద్వారా ఏరియా ప్రత్యేకతను చాటుకోవాలన్నారు.అనంతరం మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, సేవాసమితి అధ్యక్షురాలు సునీత, ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ అనిత, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం నర్సి రెడ్డి, వెంకటరమణ, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, వీరభద్రుడు, రాముడు, షబ్బీరుద్దీన్, సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీభాగ్య ఆస్పత్రి కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం

*పాల్వంచ, జనవరి 26 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణంలో ఉన్న శ్రీభాగ్య ఆస్పత్రిలో డాక్టర్ శంకర్ ఎంబీబీఎస్ ఎండీ జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్ కోసం ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షుడు రమేష్ రాథోడ్ ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ఆర్థోపెడిక్ వైద్యులు సురేష్ పొడ్యాని అభినందించారు. వైద్యులు జగన్ బాదావత్, ఎస్‌బీఐ మేనేజర్ కిరణ్, రాజేష్ ఇస్లావత్, రాందాస్, బొల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

*పాల్వంచ, జనవరి 26 - ప్రభాతవార్త:*



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాపూజీనగర్‌లో మహాత్మాగాంధీ ఫౌండేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. చిన్నశివమందిర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ పాల్గొని స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జూపల్లి దుర్గాప్రసాద్, పెండ్యాల కృష్ణ, ప్రసాద్, దారం శ్రీనివాసరావు, పెండ్యాల రోజాలక్ష్మి, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్, జూలూరి మల్లేష్, మెడికల్ శ్రీనివాస్, పెండ్యాల సతీష్‌లు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :*



మణుగూరు మండలంలో రిపబ్లిక్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు, అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వాహకులు, పార్టీల నేతలు, విద్యాసంస్థల యజమాన్యాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు జ్యూడిసియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు జడ్జీ వెంకటేశ్వర్లు, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం జి. వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మురళి, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ ముత్యం రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.నాగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం విజయకుమారి, ఆర్టీసీ డిపో నందు మేనేజర్ టి స్వామి, ఆయా పార్టీ కార్యాలయాల నందు ఆయా పార్టీల నేతలు, మణుగూరు ఏరియా యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా యూనియన్ల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు జెండాలు ఎగురవేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకం ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి,జనవరి 26, ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గణతంత్ర దినోత్సవ వేడుక నేపథ్యాన్ని వివరించారు. హాత్ సే హాత్ జోడో యాత్రను, జిల్లా కాంగ్రెషన ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో నగర కాం గ్రెస్



అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెషన కార్యని ర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి, పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఎ బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెష్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర కాంగ్రెష్ కార్పొరేటర్‌లు మిక్కిలినేని మంజులా నరేందర్, మహ్మద్ ముస్తఫారపేదా బేగం, సయ్యద్ హుస్సెన్, గజ్జెల్లి వెంకన్న, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐఎన్‌టీయుసి అధ్యక్షులు నరాల నరేష్, మద్ది వీరారెడ్డి, బోజడ్ల సతీష్, నసీర్, నూకారపు వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, సంపటం నర్సింహారావు, బెజ్జం గంగాధర్, జమీర్, గౌస్, మహ్మద్, వసీం, బిక్షపతి, రాథోడ్, యాసబోయిన శ్రీశైలం, కొర్ని సీతారాములు, గడ్డం వెంకటయ్య, ప్రసాద్, రుక్మొద్దీన్, రియాజ్, రామూర్తి నాయక్, గోపి నాయక్, వీరెల్లి సీతారామయ్య, రాంబాబు, ఆవుల రామకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





ఖమ్మం కార్పొరేషన్, జనవరి 26, ప్రభాతవార్త ః

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల స ంఘం అధ్యక్షుడు ఎండి హమీమ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జరుపుకోన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం అధ్య క్షులు ఎండి హాకీమ్ మాట్లాడుతూ.... గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాసరి వేణుగోపాల్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బి రామారావు, వీరారెడ్డి, బాబురావు, వీజీకె మూర్తి, జానీ మియా, నాగరాజు, ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఎల్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేబోయిన సారథ్యంలో 25వ డివిజన్‌లో**

25వ డివిజన్‌లో పలు వీధులు చర్చి రోడ్డు, బేబీమూన్ స్కూల్‌లో, మర్రి బావి సెంటర్, హెబిటాట్‌నగర్, పలు వీధులలో జాతీయ పతకావిష్కరణ 25వ డివిజన్ కాంగ్రెష్ కమిటీ ఆధ్వర్యంలో గావించినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసిర పూర్ణ, ఎన్ రాధాకృష్ణ, రాకోండే కృష్ణ, ఎస్సీ నగర్ కాంగ్రెస్ నాయకులు మార్కంపూడి నాగభూషణం, మైనార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె ఖాజా, డివిజన్ పెద్దలు మహాంకాళజ చంద్రశేఖర్‌రావు, వి నమశివాయ, గుమ్మడెల్లి కృష్ణమూర్తి, జి మోహన్‌రావు, బీసీ సెల్ నాయకులు బండారు శ్రీను, ఏరువా కృష్ణమూర్తి, గోజే వీరన్న, ఐఎన్‌టీయుసీ వన్ టౌన్ అధ్యక్షులు పంది నరేష్, జి గురుమూర్తి, కె రామాస్వామి, డివిజన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ సిహెచ్ వీరభద్రం, డివిజన్ మహిళలు, గోనే రమాదేవి, ఎం రాంబాబు, బి సుభద్ర, శీలం దేవిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

74వ గణతంత్ర దినోత్సవ శుభసందర్భంగా గురువారం లకారం ట్యాంక్ బండ్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను డివిజన్ కార్పొరేటర్స్ కర్నాటి కృష్ణ, సరిపూడి రమాదేవిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ అంజిరెడ్డి, సరిపూడి సతీష్, వెంకటేశ్వర్లు, సాయిక్రిష్ణ, ట్యాంక్ బండ్ సెంటర్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మహ్మద్ ఠాగూర్, యాకుబ్ పాషా, రాజశేఖర్, నగేష్, పరీద్ తదితరులు పాల్గొన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో అమరవీరుల త్యాగమూర్తులను స్మరించుకొని పతాకావిష్కరణ చేశారు.

# రెజొనెన్స్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు






ఖమ్మం విద్యావిభాగం, జనవరి 26, ప్రభాతవార్త ః

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజోనెన్స్ స్కూల్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిందని రాజ్యాంగం ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే ఈ రిపబ్లిక్ డే అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు జాతీయ నాయకులు ఫ్యాన్సీ డ్రెస్‌లో ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఆటపాటలతో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా వేల్పుల సుధాకర్ నియామకం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 26, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా వేల్పుల సుధాకర్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.... బీజేపీలో క్రమశిక్షణతో పని చేసిన కార్యకర్తలకు ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని తన నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జనాలకి చేరువయ్యేలా అంకితభావంతో పని చేస్తామని ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతికి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణకి, రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావుకి, దొంగల సత్యనారాయణకి, విద్యాసాగర్‌కి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఖమ్మం, ప్రభాతవార్త



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు గళణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ వేడుకలో మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యతో పాటు ఖమ్మం నగర నాయకులు, నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

వైరా, జనవరి26,ప్రభాతవార్త:



వైరా మండలం 74వ గణతంత్ర వేడుకలను వాడ వాడలా ఘనంగా జరుపుకున్నారు. వైరా ఎమ్మెల్యే కార్యాలయంలో శాసన సభ్యులు రాములు నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగరవేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ సూతకాని జైపాల్, వైరా కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో రాందాస్‌నాయక్, క్యాంపు ఆఫీసులో మదన్‌లాల్,వేద పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, వాసవి కళ్యాణ మండపంలో నంబూరు మధు జాతీయ జెండా ఎగరవేశారు. మధు విద్యాలయం, ఠాగూర్ విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వివిధ వాణిజ్య బ్యాంకుల్లో జాతీయ జెండా ఎగరవేశారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. వైరా గాందీచౌక్‌లో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేవశ్వరరావు జెండా ఎగరవేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా స్వచ్ఛంద సంస్థ మేమున్నాం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.




## ఘనంగా గణతంత్ర వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెంలో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సంధ్యారాణి, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీను. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఊకే రామనాథం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300వాలీబాల్ కిట్లు పంపిణీ

అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి (పీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్)సహాయ,సహకారాలతో పినపాక నియోజకవర్గంలోని యువతకు క్రీడల్లో రాణించేందుకు 300వాలీబాల్ కిట్లను మాజీ ఎమ్మెల్యే,అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాతకు అందజేశారు.అందులో భాగంగా గురువారం మండలంలోని యూత్‌కు 30కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో పినపాక నియోజకవర్గంలో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్,మాజీ ఎంపీటీసీ ముత్తినేని వాసు,ఒరుగంటి రమేష్,పాయం సర్వేశ్వరరావు,ఎంహెచ్‌డీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్,మురికిపూడి నాగరాజు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.

74వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని అధికారులు, అనధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు ఠనంగా నిర్వహించారు. తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ వి సురేష్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి వరప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో సీఐఈ సీహెచ్ శ్రీనివాస్,ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ,మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం సత్యనారాయణ, అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో ఉపాధ్యక్షులు గాదె వెంకటరెడ్డి,సీఈఓ వెంకటేశ్వర్లు, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ ఎన్ సత య్రప్రకాష్, మండలంలోని 24గ్రామ పంచాయతీలలో సర్పంచులు,అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# పాలకుల,అధికారుల మాటలు నీటి మూటలేనా

-ఈ వార్డెన్ మాకొద్దు

-అధ్వాన్నంగా హాస్టల్ నిర్వాహణ

- కనీసం తాగు నీటి వసతి కూడా సరిగా లేదని హాస్టల్‌లోని విద్యార్థుల ఆవేదన

మణుగూరు రూరల్,జనవరి 26 ప్రభాతవార్త:



విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం..అంటూ పాలకులు,అధికారులు చెబుతున్న మాటలు ..నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. ఊరంతా గణతంత్ర వేడుకలు జరుపుకుంటుంటే మణుగూరు షెడ్యూల్ సంక్షేమశాఖ బాలుర వసతి గృహంలో మాత్రం విద్యార్థులు తమకు వార్డెన్ సరిపడా అన్నం పెట్టడంలేదని,కనీస తాగడానికి మంచినీరు కూడా లేవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎస్సి బాలుర హాస్టల్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ ఇష్టానుసారంగా వచ్చి వెళ్తుంటాడని తమ సమస్యలు ఎంత చెప్పిన నిర్లక్ష్యపు సమాధానాలతో పట్టించుకోవడం లేదన్నారు. భోజనం బాగుండటంలేదని అది కూడా మెనూ ప్రకారం పెట్టడం లేదని..ఎక్కడ చూసిన అపరిశుభ్రత,పాకురు ఉండటంతో స్నానాలు చేయడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. దోమల బెడద,మరగుదొడ్లు శుభ్రంగా లేవని అనార్యోగానికి గురవుతున్నామని..జర్వం వస్తే ఇంటికి వెళ్లాల్సిందేనని బోరుమంటున్నారు. గురువారం ఎస్సి హాస్టల్ వార్డెన్ చేస్తున్న తంతును తోటి సీనియర్ విద్యార్థులు సెల్ ఫోన్‌లో చిత్రీకరిస్తుంటే వారితో వాగ్వాదానికి దిగిన వార్డెన్ ఆ సెల్‌ఫోన్‌ను పగల గొట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులను కొట్టబోయారన్నారు. మీరు ఎవరికి చెప్పుకున్నా.. నాకు భయం లేదు. పోలీసులు,అధికారులందరూ నాకు తెలుసు అనడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సి హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి హాస్టల్‌లో నెలకొన సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా విధులు నిర్వమిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు.విద్యార్థులు కోరుతున్నారు.

# సింగరేణి అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

-సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్. చంద్రశేఖర్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి26 :

సింగరేణి సంస్థ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్. చంద్రశేఖం అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ నెల చివరిలో పదవి విరమణ పొందనున్న సందర్భంగా సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎన్. చంద్రశేఖర్ దంపతులను ఇల్లందు క్లబ్‌లో ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏరియా అధికారులు పూలమాలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి అంకిత భావతంతో పనిచేశానని, కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీ ప్రవేశపెట్టామన్నారు. సంస్థ పురోఅభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, సేవా సమితి, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మౌలాలికి ఉత్తమ సేవా అవార్డు

మణుగూరు రూరల్,జనవరి 26 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న షేక్ మౌలాలికి 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవా అవార్డును కొత్తగూడెం నూతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్,ప్రభుత ్వ విప్, రేగాకాంతారావు చేతుల మీదుగా అందుకున్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

పాల్వంచ, జనవరి 26 - ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్య ంలో పాల్వంచలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. దమ్మపేట సెంటర్‌లో జాతీయ జెండాను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఎగురవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రేపాక రమేష్, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, సంతపల్లి గోపాల్, కనకరాజు, గార్లపాటి కిరణ్, కరకపల్లి ప్రవీణ్, కిరణ్‌గౌడ్, నరేష్, కిట్టు, శ్రీను, జలీల్, సురేందర్, కిషోర్ నాయుడు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

అశ్వాపురం,జనవరి26,ప్రభాతవార్త.



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మల్లెలమడుగు సర్పంచ్ కోడి క్రిష్ణవేణి,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ తెలిపారు.గురువారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 74వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఘనతంత్ర దినోత్సవ పతాకావిష్కరణ అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలు ధీటుగా తీర్చిదిద్దేందుకు మన ఊరు-మన బడి కార్యక్రమంలో అన్నివసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఐఐటీ,ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నందున విద్యార్థులు ఇష్టపడి చదవాలని సూచించారు.ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న అభ్యర్థనమేరకు రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను స్వయంగా సమకూర్చి అందజేశారు.ఈ కార ్యక్రమంలో ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు,వార్డుసభ్యులు గొడ్డుగొర్ల వెంకన్న,బేతం రమణమ్మ,కదారి దుర్గ,ఎస్ఎంసీ వైస్‌చైర్మన్ వేల్పుల వెంకన్న,సభ్యులు గొడుగు రామ్మూర్తి,మాజీ సర్పంచ్ సర్గం బాలనర్స య్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి,మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,తూము చిన వీరరాఘ వులు,గొర్రెముచ్చు వెంకటరమణ,చిలకా వెంకటరామయ్య,గడకారి రామకృష్ణ,మంగళగిరి రామకృష్ణ,జూపల్లి కిరణ్,ప్రాధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టేకులపల్లి మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఇంద్రాసేన రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, ఎంపీపీ భూక్య రాధ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ కల్పన, కోయగూడెం ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, సులానగర్ వైద్యాశాలలో వైద్యాధికారి దినేష్, మండలంలోని పాఠశాలల్లో ఆయా హెచ్ఎంలు, గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శులు, గ్రామాలల్లో నాయకులు జెండా



ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర సమరయోధుల మహానుభావుల గురించి కొనియాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, ఎంపీటిసిలు, స్థానిక



నాయకులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భూక్య శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యలయంలో పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ పార్టీ కార్యాయంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతావనికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిన రోజు : ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
భారతావనికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిన రోజుగా దేశం గణతంత్ర భారతంగా అవతరించిన రోజుగా దేశ చరిత్రపుటల్లో జనవరి 26 సువర్ణాక్షరాలతో లిఖించబడిందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఇల్లెందు లోని తన క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇల్లెందు పట్టణంలో..
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని పలు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, జగదాంబసెంటర్లోని



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్ జెండా ఎగురవేయగా, ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ తేజస్వి, డాక్టర్ మాధురి, డాక్టర్ సాయిచరిష్మా, డాక్టర్ బాన్సిలాల్, డాక్టర్ విజయ, డాక్టర్ విజయశ్రీ, డాక్టర్ మురళీధర్, డాక్టర్ అర్ష, డాక్టర్ రమ్య, సీనియర్ హెడ్ నర్స్ జగదాంబ, సూపర్‌వైజర్



రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జడమంచి ముఖేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణవేణి, పోలీస్ స్టేషన్లో సీఐ బానోత్ రాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీ, భారతీయ జనతాపార్టీ తదితర పార్టీల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో మహిళా జర్నలిస్ట్ జహరాబీతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఇల్లెందు పట్టణంతో పాటు, ఇల్లెందు మండలంలో కూడా గణతంత్ర వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.

## సింగరేణిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గనులు, విభాగాలలో జాతీయ జెండాను ఆయా అధిపతులు ఆవిష్కరించారు. జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్ఫ్ స్టేడియంలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించి సెక్యూరిటీ, భూరత్ స్కౌట్స్, గైడ్స్, ఎన్‌సీసీల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి, రవాణాలో ఏరియా ముందంజలో ఉన్నదని మిగిలిన లక్ష్యాలను సాధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, పిరమిడ్స్, దేశభక్తి జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆఆదినారాయణ, పర్సనల్ అధికారులు శ్రీహరి, కృష్ణ, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఏరియాలోని వివిధ గనుల, అన్ని విభాగాల అధికారులు, కార్మికులు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బాలభారతి విద్యార్థుల శకటాల ప్రదర్శన

**తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త**
74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక బాలభారతి విద్యాలయం విద్యార్థులు గురువారం ఘనంగా శకటాలను ప్రదర్శించారు. వారు ప్రదర్శించిన శకటాలు భారతీయ క్షిపణి వ్యవస్థ, అర్జున యుద్ధ ట్యాంక్, ఐఎన్ఎస్ విక్రాంత యుద్ధ నౌక, కాళేశ్వరం, సీతారామం ప్రాజెక్ట్, తెలంగాణ సంస్కృతి నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన బాలభారతి విద్యాలయం నుండి తల్లాడ రింగ్ రోడ్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, తల్లాడ సహకార పరిమితి సంఘం ఛైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు జీవిఆర్, కెవిఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, హెచ్ఎం షేక్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.






## టేకులపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శాసనసభ్యురాలు బానోత్‌హరిప్రినాయక్ మండలంలో గురువారం పర్యటించారు. మండలంలోని పెట్రాంచెలక గ్రామంలో జరిగిన ఓని అంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులకు ఆశీర్వదించారు. లచ్చగూడెం గ్రామంలో శిరీష వెంకటేశ్వర్లు వివాహార శుభాకార్యనికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అదే గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ జోగరాణి కుటుంబ సభ్యులు పాయం చుక్కమ్మను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మనోధైర్యంను ఇచ్చారు. దొడ్డ కృష్ణ బాబు కృష్ణవేణి దంపతుల కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్, ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, శివకృష్ణ, కాలే ప్రసాదరావు, రవి, నాగేందర్, కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును సత్కరించిన ప్రెస్‌క్లబ్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా గురువారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక కావడం పట్ల ప్రెస్‌క్లబ్ సభ్యులు రాజేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి పొంగులేటి ఆర్థిక సహాయాలు



**తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త**
మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన ధరావత్ త్రివేణి కుమార్తె గుండె ఆపరేషన్‌కు ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గొడుగునూరు లక్ష్మీరెడ్డి, మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.
**చర్చి వార్షికోత్సవానికి** తల్లాడలో రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద చర్చి 25వ వార్షికోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గొడుగునూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలువగా వార్షికోత్సవ మహోత్సవానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జెడ్పీటీసీ మూకర ప్రసాద్, మూకర చార్లెస్, బత్తుల వెంకటేశ్వర్లు, మూకర దోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయితీగా కొమ్మినేపల్లి

**కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:**
కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది. గురువారం జిల్లా కేంద్రంలో కొత్త కలెక్టరేట్ కార్యాలయంలో కన్నుల పండుగగా నిర్వహించిన 74వ,గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూకు జిల్లా కలెక్టర్ అవార్డును ప్రధానం చేశారు. ప్రశంసపత్రాన్ని అందజేశారు జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు అభినందించారు. అవార్డును పొందడం పట్ల ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీస్, ఏపివో ఏ.శ్రీరాణి, మండల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# దమ్మపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు





*దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త*

74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలో ్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, తదితర కూడలిల వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. దమ్మపేట పంచాయతీ కార్యాలయంల, ఎంపిడిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ఐసిడిఎస్ కార్యాలయంలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గాంధీబొమ్మ సెంటర్‌లో, ఎటిడబ్ల్యూఓ కార్యాలయంలో ఎటిడబ్ల్యూఓ, భగత్‌సింగ్ సెంటర్‌లో, పశువైద్యశాలలో వైద్యాధికారి మన్యం రమేష్‌బాబు, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ కె లక్ష్మి, ఉన్నత పాఠశాలలో, సొసైటీ కార్యాలయంలో, కోపరేటివ్ బ్యాంక్‌ల వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. అనంతరం పలువురు వక్తలు గణతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, జాతీయ పతాక ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో:

దమ్మపేటలో బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించగా నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ పరిపాలన ప్రారంభమైన నాటి నుండి నేటి వరకూ భారతదేశం యొక్క సమగ్రత, సార్వభౌమత్యాన్ని కాపాడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ శ్రీనివాస్, ఉడతనేని విశ్వేశ్వరరావు, కె బాలాజీ, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వెన్నల జెండా







*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

మండలంలో 74వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, వివిధ సంఘాలు, పలు కూడలిల వద్ద గురువారం త్రివర్ణపతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, స్థానిక హైస్కూల్‌లో, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో, అశ్వారావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయం, పేరాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ విద్యాదర్‌రావు, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ కృష్ణయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సంకా ప్రసాద్, రింగ్‌రోడ్ సెంటర్‌లో, గాంధీబొమ్మ సెంటర్‌లో, వ్యవసాయ కళాశాల వద్ద, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, ఐటిడిఎ కార్యాలయం వద్ద, అటవీశాఖ రేంజ్ కార్యాలయం వద్ద, ఉద్యానశాఖ వద్ద, రవాణా శాఖ తనిఖీ కేంద్రం వద్ద, ప్రెస్‌క్లబ్ కార్యాలయం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, రింగ్‌రోడ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మండలంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు కూడలిలో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా బాధ్యులు జెండా ఆవిష్కరణలు చేసి స్వాతంత్ర్యదినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పలు పాఠశాలలో ్ల విద్యార్థిని, విద్యార్థులు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, నాయకులు మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, అట్టం రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆర్‌టిసిని ఆదరించాలి:డిపో మేనేజర్



*దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త:*

ప్రజలు తెలంగాణ ఆర్‌టిసిని ఆదరించాలని సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ చైర్మన్, ఎండిల ఆదేశానుసారం నిర్వహిస్తున్న ప్రజా రవాణా చైతన్య రథం సత్తుపల్లిడిపోకు చేరుకుంది. ఈ క్రమంలో సత్తుపల్లి డిపో పరిధిలోని దమ్మపేటలో ఆర్‌టిసి కళాబృందం పర్యటించి ఆర్‌టిసి బస్సులు, ఆర్‌టిసి కల్పిస్తున్న రాయతీల గురించి అవగాహన కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతీరోజూ ఒకే రూట్‌లో ప్రయాణం చేసే వారికి సీజన టికెట్ పెట్టడం జరిగిందని అన్నారు. తిరుపతి వెళ్ళే వారికి బస్సులోనే దర్శనం టికెట్ ఇవ్వబడుతుందన్నారు. ఆర్‌టిసి బస్సులో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం అని అన్నారు. కావున ప్రజలు ఆర్‌టిసిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ విజయలక్ష్మి, ఎంఎఫ్ వెంకట నారాయణ, కళాబృందం సభ్యులు సాంబయ్య, శంకర్, శ్రీనివాస్, రమేష్, వెంకటస్వామి, సత్తుపల్లి డిపో స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వామపక్షాల ఆధ్వర్యంలో వాహన ర్యాలీ



*అశ్వారావుపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు కె పుల్లయ్య, గోకినేపల్లి ప్రభాకర్, జి రామకృష్ణల నేతృత్వంలో గురువారం స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం నుండి భగత్‌సింగ్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు కూడలిల మీదుగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను, విధానాలపై నిరసన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, చిరంజీవి, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మినారాయణ, రఫీ, వాసం బుచ్చిబాబు, తగరం జగన్నాధం, గడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## పాఠశాలకు కలర్ జిరాక్స్ వితరణ



*దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మందలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు గురువారం కలర్ జిరాక్స్ మిషన్‌ను వితరణగా అందజేశారు. పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మినీ కలర్ జిరాక్స్‌ను గణతంత్ర్య వేడుకల రోజున పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు తమవంతు తోడ్పాటు అందించడం సంతోషకరమైన విషయమని, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కూడా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠా వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి త్రయాహ్నిక విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ ప్రదక్షణం, భూతబలి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, పంచగవ్యస్థాపన, దీక్షా ధారణ, క్షీరాదివాసము, అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలను జరిపారు. 28వ తేదీ శనివారం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

## ఉత్తమ సొసైటీగా నారాయణపురానికినప్రశంస



*అశ్వారావుపేట రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:*

74వ గణతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లాలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను మండల పరిధిలోని నారాయణపురం సొసైటీకి ఉత్తమ సొసైటీగా గుర్తింపు దక్కింది. ఈ మేరకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుల సమక్షంలో నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు ఉత్తమ సొసైటీ ప్రశంసా పత్రంను అందుకున్నారు.

# గ్రామాల్లో రిపబ్లిక్ డే వేడుకలు

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

సింగరేణి మండలం రొట్టమాకురేవు రైతువేదిక వద్ద మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్ ఆధ్వర్యంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను ఆశించి రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోతే ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. కాగా గుంపెళ్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు పొదెం అరుణ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు దేవి, బానోతు సునీత, తాటి నాగేంద్ర, ఆశ వర్కర్లు బి లలిత, సైదమ్మ పాల్గొన్నారు. మాదారం పంచాయతీ కార్యక్రమంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ జెండా ఎగురవేయగా ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, ఉపసర్పంచ్ వెంకట అప్పారావు, గుర్రం నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. బాగ్యనగర్‌తండా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, గుట్ట కింద గుంపు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎట్టి రజినీరామారావు, పేరుపల్లి పంచాయతీకార్యాలయంలో సర్పంచ్ అజ్మీరనాగేశ్వరరావు, పోలంపల్లి పంచాయతీ



కార్యాలయంలో సక్రునాయక్, రావోజీతండా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మామోహన్, సూర్యా తండా పంచాయతీ కార్యాలయంలో జర్పుల శాంతి అచ్చు, మాణిక్యారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బూక్యా రంగారావు, భీమలపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ మాలోతు కిషోర్, రేలకాలయపల్లి పంచాయతీ కార్యాలయంలో భూక్యా రమణ, విశ్వనాథపల్లి పంచాయతీ కార్యాలయంలో ఇంద్రజ్యోతి జెండాను ఎగురవేసారు.

# రైతులకు ఏక కాలంలో రూ. రెండు లక్షల ఋణమాఫీ: కాంగ్రెస్

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌అధికారంలోకి రాగానే రైతులకు ఒకేసారి రూ. 2లక్షల ఋణమాఫీని అందచేస్తుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి ప్రతినిధి దారావత్ భద్రునాయక్‌లు అన్నారు. కారేపల్లిలో గురువారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం నూతనంగా ప్రారంభించిన గడప గడపకు కాంగ్రెస్‌కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అనేక ప్రాంతాలలో కాంగ్రెస్ పట్ల ఆదరణ



కనబరుసు న్నారని అన్నారు. ఎన్నికలలో కా ంగ్రెస్‌పార్టీ రైతులు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు రైతులకు ఇబ్బందులు కలగజేస్తున్న ధరణి పోర్టల్ రద్దుతో పాటు పసుపు బోర్డు ఏర్పాటు, రైతు కూలీలలకు ఏడాదికి రూ. 12వేల ఆర్థిక సహాయం, కౌలురైతులకు ప్రతి ఎకరాకు రూ. 15వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించే క్రమంలో సరికొత్త రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటుతోపాటు రైతు కమీషన్ ఏర్పాటుచేస్తామన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి కా ంగ్రెస్ ప్రణాళికను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బూక్యా పార్వతి, ఎస్సీసెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, ఓబిసి సెల్ అధ్యక్షులు బోళ్ల రమేష్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సురేందర్ మణియార్, భూక్యా తారాచంద్ నాయక్, ఈసాల వెంకటేశ్వర్లు, తోటకూరి రాంబాబు, భూక్యా బాలు, రవి, వెంకన్న, గుండ్ల జగన్నాధం, మహిళా నాయకురాలు ఈసాల చాయాదేవి, బానోతు పద్మ, అంకి, శ్రావణ్‌కుమార్, గోవర్ధన్, రవీందర్ పాల్గొన్నారు.

# గరికపాడు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

వైరా, జనవరి26, ప్రభాతవార్త:

వైరా మండలం గరికపాడు ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఖమ్మం వారు పాఠశాలలో గత రెండు రోజులుగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన బాణాల శృతికి రూ.5వేలు, గోను



అనూషకు రూ.3500లు, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఖమ్మం వారు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ నుండి వై. అనిల్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేనేజర్ పి.ఎల్.సాయిలింగారెడ్డి, సీనియర్ ఆఫీసర్ వై.మహేందర్‌రెడినడ, న్యూట్రిక్లినిక్ ఎగ్జిక్యూటివ్ వైరా పట్టణ ప్రముఖులు నాగార్జున ఆగ్రోస్ నిర్వాహకులు చింతనిప్పు వెంకటేశ్వరరావు, అన్నదాత సీడ్స్ ఏలూరి వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ తెల్లూరు సైదమ్మ, గ్రామ పెద్దలు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

వైరా, జనవరి26, ప్రభాతవార్త:

74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వైరాలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను బానోతు మదన్‌లాల్ ఎగరవేశారు. మదన్‌లాల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను పనంగా పెట్టి భారతదేశం కోసం ఎన్నో పోరాటా లు చేశారని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమే సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందుతున్నా యని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన సచివాలయం భవనానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరును పెట్టడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, ఆయన వ్రాసిన రాజ్యాంగ మనందరి జీవితాల్లో వెలుగులు



నింపుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, చిలకా కోటయ్య, వనమా చిన్ని, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, మల్లేష్‌యాదవ్, కిలారు కిరణ్, ఆదూరి ప్రేమ్‌కుమార్, పారుపల్లి నాగం, గుజ్జర్లపూడి దేవరాజు, వల్లెపు రాము, యంగ్రాతి గోపాలరావు, విలాసాగరం నరేష్, సురేష్, ఏలూరి నర్సింహారావు, మదుపల్లి క్రిష్ణ, నల్లగొండ నాని, బత్తుల వెంకటేష్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, పుప్పల పూర్ణయ్య, అంబల ఉదయ్, రామిరెడ్డి, పరశురామయ్య, పుప్పల సైదారావు, దొంతెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

కారేపల్లి బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం రిపబ్లిక్‌డే సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండల ప్రజాప్రతినిధులు, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలకు అందరూ కలసి పనిచేయాలని పార్టీ ఉన్నతికి తాము ఎపుడూ ముందుంటామని చెప్పారు. ఈ సందర్భంగా బానోతు బాలు జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్‌చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, తోటకూరి రాంబాబు, అడ్డగోడ అయిలయ్య, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, ఎండి హనీఫ్, భూక్యా జామ్లా, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు యర్రబెల్లి రఘు, షేక్ మజీద్‌పాషా, బిందె రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు బానోతు పద్మావతి, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, వాంకుడోతు నరేష్, భూక్యా రాంకిషోర్‌నాయక్, బానోతు వీరన్న (చక్రం), కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఎంపిటిసి దంపతుల విరాళం

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

కారేపల్లిలో నిరా ్మణంలో ఉన ్న గంగమ్మతల్లి అమ్మవారి ఆలయ నిర్మాణాలకు మాదారం ఎంపిటిసి దంపతులు భాగం రూపానాగేశ్వం రావులు రూ. 15116లు విరాళంగా కమిటి నిర్వాహకులు ఇమ్మడి తిరుపతి రావుకు గురువారం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, చెరుకూరి వెంకటేశ్వర్లు, పాపినేని నాగేశ్వరరావు, మహేష్, కు ర్రం నరసయ్య, చట్టు నరసయ్య, బానోతుకోటి పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బోరు ఏర్పాటు

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

సింగరేణి మండలం మాదారంలో గల గంగమ్మ తల్లి గుడి వద్ద గురువారం దాతల సహకారంతో నూతనంగా బోరు పనులను ప్రారంభించారు. గుడికి వచ్చే భక్తులకు నీటి సమస్య తలెత్తకుండా దాతలు కప్పెర నాగేశ్వరరావు రూ. 30వేలు, రావుల లింగరాజు రూ. 12వేల ఆర్థిక సహాయంతో నూతనంగా బోరు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, గుర్రం నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, బట్టు సంగయ్య, కంచం కోటయ్య, భట్టు నాగేశ్వరరావు, మర్లపాటి శ్రీను, జడల వెంకటేశ్వర్లు, భట్టు నరసయ్య, భట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌ను సన్మానించిన ఆలయ చైర్మన్

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 26

రిపబ్లిక్‌డే సందర్భంగా సింగరేణి మండలం పేరుపల్లిలో జమ్ముకాశ్మీర్ సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్న పేరుపల్లి గ్రామస్తులు అలెం ప్రశాంత్‌ను గురవమ్మతల్లి ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు ,గ్రామ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేశ పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సైనికుల సేవలను ఎవరూ మర్చిపోరాదని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో పేరుపల్లి ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు షరీఫ్‌పాషా, రాయల శ్రీను, దనసరి శ్రీను, పప్పుల ప్రవీణ్, చంద్రయ్య, వీరనాగులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త**

కల్లూరులో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామపంచాయితీలలో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి. కొండలరావు, ఎస్సీ వసతిగృహంలో స్టాలిన్, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ లక్కినేని నీరజ, పంచాయితీ రాజ్ డివిజన్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లవన్‌కుమార్, నవ్యకాంత్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో గణేష్, ఐకెపి కార్యాలయంలో వెంకట రామారావు, రైతు వేదికలో ఎఈఓ దీపిక, ఎంపిడిఓ కార్యాలయంలో బి.రవికుమార్, సొసైటీ కార్యాలయంలో బోబోలు లక్ష్మణరావు, పశువైద్యశాలలో మమత, తహశీల్దార్ కార్యాలయంలో బాబ్జి ప్రసాద్, ఎఎంసి కార్యాలయంలో లక్ష్మణరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో రూప, బీసీ వసతి గృహంలో రామారావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆనంద్‌కుమార్, గురుకులంలో అప్పలనాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కె. శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాలలో మాధవరావు, పెద్దకోరుకొండి విద్యుత్ శాఖ కార్యాలయంలో తిరుపతయ్య, చెన్నూరు ప్రభుత్వ వైద్యశాలలో లావణ్య, తబస్సుమ్, చెన్నూరు సొసైటీలో పాలెపు రామారావు, పోచవరం సొసైటీలో నర్వనేని అంజయ్య, ఆర్డీఓ కార్యాలయంలో





సిహెచ్. సూర్యనారాయణలు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చెన్నూరు గ్రామపంచాయితీలో...**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయితీలో సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. చెన్నూరు గ్రామపంచాయితీ పరిధిలోని పశువుల ఆసుపత్రిలో డాక్టర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర డాక్టర్లు గోపి, ఎన్. కోటేష్, శివకుమార్, విజయ్‌కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఎర్రబోయినపల్లిలో...**

కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామపంచాయితీలో సింగిశాల పద్మ ప్రసాద్, ఉప సర్పంచ్ అమర్లపూడి స్వరాజ్యం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ కాకర్ల రంగారావు, వార్డు సభ్యులు, ఎంపిటిసి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**సెయింట్ మైఖేల్ స్కూల్లో...**

పట్టణంలోని సెయింట్ మైఖేల్ స్కూల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మానుకొండ కిరణ్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పుల్లారావు, నాజీ, సతీష్, అరుణ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు

**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖ ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పలు శాఖల్లో 2022 సంవత్సరంలో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలను కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొండలరావుకు గత మూడు



సంవత్సరాలుగా డివిజన్ కార్యాలయంలో ఉత్తమ సేవలందిస్తూ గుర్తింపు పొందిన ప్రశంసాపత్రం, నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయంలో ఏఈగా పనిచేస్తున్న సాయిరాంకు ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న శ్రీలక్ష్మికు అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ అన్వర్‌లకు వారి అత్యుత్తమ సేవలకు గుర్తింపుగాను కలెక్టర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు వారిని అభినందించారు.

## విగ్రహ ప్రతిష్టామహోత్సవంలో ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రంగాపురంలో శ్రీ సీతారామచంద్రస్వామి, ఆంజనేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఆ సీతారామచంద్రస్వామివార్ల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్రకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, చెన్నారెడ్డి, మానుకోట మధు, గ్రామ నాయకులు దాసరి శ్రీధర్‌రెడ్డి, భీమిరెడ్డి ముత్తారెడ్డి, నడ్డి కృష్ణ, మురళీ పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా 'విజయ'



**సత్తుపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**

సత్తుపల్లి అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారి పేట 6వ కేంద్రంలో అంగన్‌వాటీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న కోట విజయ ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైయ్యారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ చేతుల మీదుగా విజయ ఉత్తమ టీచర్‌గా అవార్డు అందుకున్నారు. పైన తెలిపిన కేంద్రంలో 25 ఏళ్లగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు, ఎన్నికల విధులు, ఓటరు నమోదు కార్యక్రమాలతో పాటు వివిధ పలు రకాల ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యులుగా ఉంటూ సేవలందిస్తున్న విజయను ఆ శాఖ ఉన్నతాధికారులు గుర్తించి ఉత్తమ టీచర్‌గా ఎంపిక చేయడం జరిగింది. కేంద్రం పరిధిలోని బడి ఈడు పిల్లలను నూటికి నూరు శాతం పాఠశాలలో చేర్పిస్తూ సేవలందిస్తున్న విజయను బెస్ట్ టీచర్‌గా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. తాను కలెక్టర్ చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్‌గా జిల్లా ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన ఉన్నతాధికారులు సీడీపీవో కొండమ్మ, సూపర్ వైజర్ రజనిలకు విజయ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న విజయను ఆ శాఖ పీడీ సంధ్యారాణి, సీడీపీవో కొండమ్మ , సూపర్ వైజర్ రజని, తోటి టీచర్‌లు అభినందనలు తెలిపారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, సంస్థలలో ఆయా శాఖల అధికారులు జాతీయ పతకాలను ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వియం. బంజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భూక్య పంతులి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామపంచాయితీలలో సర్పంచ్‌లు జాతీయ పతకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యులుగా డాక్టర్ కిరణ్‌కుమార్



**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించినందులకు గాను మండల పరిధిలోని లంకాసాగర్ పీహెచ్‌సి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, స్టాఫ్ నర్స్ స్రవంతిలు జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి లంకాసాగర్ సిబ్బంది శ్రీనివాస్, ప్రకాశ్‌రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, నిర్మలకుమారి, కృష్ణవేణి, మంగతాయారు, వరలక్ష్మి, ఉదయకుమారి, ఇషత్ బేగం, నాగేశ్వరి, శాంతమ్మ, కుమారి, రవికుమార్, కరీముల్లా తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

ముత్తగూడెం గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ గావించబడిన 35 అడుగుల ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ తల్లి దేవతామూర్తులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠల కార్యక్రమంతో ముత్తగూడెం గ్రామం భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రను ఆలయ, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం నేలకొండపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, కార్యాలయాల వద్ద అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల తహశీల్దార్ దార ప్రసాదు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. మండల



పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో కే.జమలారెడ్డి, స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ చైర్మన్ నంబూరి శాంత, సబ్‌ట్రెజరరీ కార్యాలయం వద్ద ఎస్‌టివో ఎన్‌వి కృష్ణారావు, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ ఆర్.విజయేంధర్, నేలకొండపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద మేనేజర్ రమ్యశ్రీ, స్థానిక గ్రంధాలయం వద్ద లైబ్రేరియన్ బి.బాబు జాతీయ



త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. స్థానిక మండల కాంగ్రేస్ పార్టీకార్యాలయం వద్ద సర్పంచ్ రాయపూడి నవీన్ జాతీయ జండాను ఎగురవేసారు. ఇక్కడి పోలీసు స్టేషన్ వద్ద స్థానిక ఎస్సై జి.స్రవంతి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. అలాగే, నేలకొండపల్లి నందు జాతీయ త్రివర్ణ పతాకాన్ని వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రీ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జండాకు ఆగ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య సెల్యూట్ చేసారు. అంతేకాక, స్థానిక గౌతమీ జూనియర్ కళాశాల నందు, గౌతమ్ స్కూల్ నందు జాతీయ పతాకాలను ఎగురవేసారు. అలాగే, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, ఎస్‌బిహెచ్, ఎన్‌జిబి, ఆంధ్ర బ్యాంక్‌ల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. అలాగే, రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి గ్రామాలలోని ప్రభుత్వ బాలురు, బాలికల వసతిగృహంల వద్ద ఆయా హాస్టళ్ళ సంక్షేమాధికారులు జాతీయ పతాకాలను ఎగుర



వేసారు. అలాగే, పైనంపల్లి, చెన్నారం, నాచేపల్లి, బోదుబండ గ్రామాలలోని సహకార సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య జాతీయ జండాలను ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం, మిటాయిలు పంపిణీ చేసారు.

# కంటి వెలుగుతో గ్రామాలలో వెలుగులు

*ముదిగొండ,జనవరి 26, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం వలన గ్రామాలలో నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతుందని, అదే విధంగా దేశానికి తెలంగాన ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని భాణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పీహెచ్‌సీ డా॥ ధర్మేంద్ర, సర్పంచ్ ఆవుల లక్ష్మారమా , ఎంపీటీసీ పచ్చ రమాదేవి, ఉప సర్పంచ్ చింతకాయల రామారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తెలంగానాలో దృష్టిలోపం కంటి సమస్యలు నిర్మూలించే చర్యలలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నదన్నారు. వృద్దులు గ్రామీణ ప్రాంతాల వారు పేదవారు కంటి సమస్యలపై ఆస్పత్రికి వెళ్ళి చూయించుకునే ఆర్థిక స్థోమత లేక బాధపడుతున్నటువంటి వారి కోసం వైద్యులు గ్రామానికి వెళ్ళి కళ్ళు పరీక్ష చేసి సమస్యకు సంబంధించిన కళ్ళజోడు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం దేశంలో, ఏ రాష్ట్రంలో లేదన్నారు. ప్రతి పేదవాడి బాధను అర్ధం చేసుకొని వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మనకు అండగా ఉండాలన్నారు. ప్రజా సంక్షేమం ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలను కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

– గ్రామ సర్పంచ్ ఆవుల లక్ష్మారమా మాట్లాడుతూ...

కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు కంటి వెలుగు లాంటిదని, బాణాపురం గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు గ్రామ ప్రజలను కోరారు.

– ఎంపీటీసీ పచ్చ రమాదేవి మాట్లాడుతూ....

సీఎం కేసీఆర్ నిరంతరం పేద ప్రజల గురించి ఆలోచిస్తూ వినూత్నమైన పథకాలను పేద ప్రజలకు అందిస్తుతన్నరని, అందులోని భాగంగా



కంటి వెలుగు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేకసుకోవాలని వారు కోరారు.

– ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.....

తెలంగాన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కార్యక్రమం బాణాపురం గ్రామంలో 15రోజులు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి నాగమణి, టీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు పచ్చ సీతారామయ్య, ఆవుల లక్ష్మారెడ్డి, ఎఎన్ఎం నర్స్ బాయి, పద్మ, పంద్రకొల రాంబాబు, గడ్డం వెంకట్, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలు,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్‌కు నివాళులర్పించిన జర్నలిస్టులు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*

బెంగుళూరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాత నిఖిల్‌కు పిండిప్రోలు గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ నివాసంలో నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్సీ మధుతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంతో భవిష్యత్తు ఉన్న నిఖిల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా భాదాకర విషయమని ఒకవేల రోడ్డు ప్రమాదం జరుగుతుందని తెలిసే అష్టదిక్కులను నిర్బందించి ప్రమాదం జరగకుండా చూడగలిగే అంత శక్తి ఉన్న భగవంతుడు తెలియకుండా రోడ్డు ప్రమాదంలో నిఖిల్‌ను తీసుకెళ్ళటం బాధాకర విషయమని చిన్నపట నుండి ఎంతో అల్లరి ముద్దు పెంచుకుంటూ విద్యాబుద్దులు నేర్పిన తల్లిదండ్రులకు ఎదిగిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఎన్నో బంధాలను తెంచి వేసిందని ఆ బాధను వర్ణించడం వర్ణతీతం అఇన వారు అభిప్రాయపడ్డారు. నికిల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగివంతున్ని ప్రార్ధిస్తూ నిఖిల్



తల్లిదండ్రులకు తాత విశ్వేశ్వరరావు, నాగమణి లకు బాబాయి తాత మధుసూదన్, రవీందర్‌కు తిరుమలాయపాలెం జర్నలిస్టుల తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మేకల నాగరాజు, గోవింద వెంకట్, పప్పుల శ్రీనివాస్, ప్రవీణన, పప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలపై శిక్షణ

*కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల ఇమాన్యుల్ ప్రార్ధన మందిరంలో పాస్టర్లకు నాయకత్వం లక్షణాలపై 2రోజుల పాటు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా బిషప్ స్వేట్ మాట్లాడుతూ.... ప్రార్ధన కార్యక్రమాలపై అనేక విషయాలను సమగ్రంగా బోధించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు. పెద్ద సంఖ్యలో పాస్టర్లు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బిషప్ స్మీత్, పాస్టర్లు జాన్ ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.




## ‘ఉత్తమ పర్యవేక్షక అధికారి’గా బండి భాస్కరరావు

*నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*



74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి మండల పరిషత్ సూపరిండెంట్ (పర్యవేక్షక అధికారి) బండి భాస్కరరావు ‘ఉత్తమ పర్యవేక్షక అధికారి’గా ఎంపికైనారు. ఈ మేరకు ఖమ్మం నగరంలో గురువారం జరిగిన రిపబ్లిక్ వేడుకలలో ఉత్తమ పర్యవేక్షక అధికారి బండి భాస్కరరావుకు జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంను అందుకున్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఉత్తమ పర్యవేక్షకుల కేటగిరి నుంచి స్థానిక మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు చేస్తున్న ప్రజలకు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన సంభందిత ఉన్నతాధికారులు ఈ ఎంపిక చేసారు. స్థానిక మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు ‘ఉత్తమ పర ్యవేక్షక అధికారి’గా ఎంపిక కావడం పట్ల నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో సి.శివ, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఇజిఎస్ సిబ్బంది హర్షం ప్రకటించి అభినందించారు.

## కోటి సంతకాల సేకరణ

*నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*



బిసి రిజర్వేషన్‌లు 50శాతం పెంచాలని, బిసి జనగణన చేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు బిఎస్‌పి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు అల్లిక వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి వీరస్వామి, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఊటుకూరి రమేష్, నాయకులు బొడ్డు పటేల్, వడ్లమూడి రాజు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మాధవరావుకు ఘనంగా సన్మానం



*నేలకొండపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

శ్రీపంచమి సందర్బంగా డిస్టిక్ వి106ఏ రీజియన్ ఫైవ్ పరిధిలోని వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, 2020 నేలకొండపల్లి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి లోని సరస్వతి విద్యాలయం నందు గత 40 ఏళ్ళుగా విద్యార్ధులకు విద్యాభోదన చేస్తూ ఉత్తమ విద్యార్ధులుగా తీర్చిదిద్దుతున్న ఆపాఠశాల ఉపాధ్యాయుడు మాధవరావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్ధులకు స్వీట్లు పంపిణీ చేసారు. అంతకు ముందు రిపబ్లిక్ డేను పురస్కరించుకుని నేలకొండపల్లి నందు వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ రేగూరి హనుమంతరావు, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, స్థానిక ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, రీజియన్ సెక్రటరీ కొత్తా రాణి, రీజియన్ కోఆర్డినేటర్ తెల్లాకుల అశోక్, జోన్ చైర్మన్‌లు షరాబు పవన్, కొత్తా కరుణ, వివిధ క్లబ్‌ల అధ్యక్షులు దోసపాటి ఉషారాణి, తెల్లాకుల వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, కోశాధికారులు పసుమర్తి శ్రీనివాస్, చారుగళ్ళ స్వాతి, దోసపాటి కళ్యాణి, ప్రతినిధులు దోసపాటి రామకృష్ణ, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు ఫలితమే స్వాతంత్ర్యం

**- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*

ఎందరో మహనీయుల త్యాగాలు ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, బ్రిటీష్ వారి నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొంది, మనవైన నడకలు వేయడం మొదలు పెట్టేందుకు, పరిపాలించుకునేందుకు రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించు కున్నామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్





అన్నారు. నూతన కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. దేశభక్తులు ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభతరుణంలో జిల్లాలో చేపట్టిన అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియజేస్తుందన్నందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ నుంచి సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. మొత్తం 7 లక్షల 90 వల మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, కంటి పరీక్షలో రీడింగ్ సమస్య ఉన్న వారికి వెంటనే కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దళితుల అభివృద్ధిపై చేపట్టినఅ ద్భుత పథకం దళితబంధు, దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి, మరో పది మంది ఉపాధి కల్పించాలన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు సాకారం చేరసేందుకు ప్రతీ నియోజకవర్గంలో వంద దళిత కుటుంబాలను ఎంపిక చేసి నూరుశాతం సబ్సిడీతో 10 లక్షలు అందిస్తున్నామన్నారు. యూనిట్లు ఎంపికలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు సెక్టార్ అధికారులను నియమించామన్నారు. మన ఊరు మనబడి, సీతారామ ఎత్తిపోతల పతకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు, వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్, సహకార, విద్యుత్‌శాఖ, పరిశ్రమలశాఖ, మిషన్ భగీరథ, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, ఆసరా పింఛన్లు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ , కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ తదితర పథకాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య. ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.

## ఖమ్మం రూరలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

*ఖమ్మం ప్రభాతవార్త :*



గురువారం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బారుగూడెం గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దతండాలో కొర్రా మురళి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టు విఠల్ బంధువుల కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వంశీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లాలోని కోదాడ మండలంలో జరిగిన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అజ్మీర అశోక్ నాయక్, మద్ది కిశోర్‌రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సూదగాని ఉపేందర్, మొండెం వెంకటేశ్ యాదవ్, గునగంటి రమేష్, వినోద్, గోవిదమ్మ, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## సింగరేణిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**- పాల్గొన్న డైరెక్టర్లు**

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*



సింగరేణి ప్రధాన కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్అండ్‌పీసీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా డైరెక్టర్ ఫైనాన్స్ బలరాం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్పోరేట్ ఏరియాలోని కార్మికులకు, కార్మిక నాయకులకు, సూపర్‌వైజర్లకు, అధికారులకు, ఇతర సిబ్బందికి 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తరువాత విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం సింగరేణి ప్రకాశం స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ కార్మికులను, అధికారులను సన్మానించారు. స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకునేందుకు, భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించేందుకు గాను ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య అధ్యక్షత వహించగా డైరెక్టర్లు బలరాం, సత్యనారాయణరావు, జీఎం పర్సనల్ ఆనందరావు, నరసింహారావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకటరావు, శేషయ్య, మధుకర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ హనుమంతరావు, ఎల్‌వీ గణపతి, సీఎంవో బీవీ రావు, జీఎం విజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రీ, జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.



## మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జెండావిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి26 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రభుత్వ విప్ రేగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు



చేసుకున్నారు. అనంతరం పినపాక నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పొశం నర్సింహారావు, మండల. పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కత్తి రాము, ముద్దంగుల కృష్ణ, యూసఫ్ షరీఫ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, రామకోటి, వేముల లక్ష్మయ్య, ఎండ్ల శ్రీనివాస్, సృజన్,రవి ప్రసాద్, తుంగల చంద్రకళ, షబాన తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా హాజరైన టీయుడబ్ల్యుజె (టిజేఎప్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం, జనవరి 26, ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.... గణతంత్ర వేడుకలు దేశవ్యాప్తంగా ప్రజలు వాడ వాడలా ఘనంగా జరుపుకుంటున్నారని, అందులో భాగంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఈ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత 12సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్‌క్లబ్ కొందరి పెత్తనంగా ఉందని, 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలతో దానికి విముక్తి కలగడం , జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా మార్గం సుగమం అయిందన్నారు. నియంత పోకడలు ఎంతో కాలం ఉండవని, ఐక్యతతో జర్నలిస్టుల ఆకాంక్ష మేరకు మంచే గెలుస్తుందని పేర్కొన్నారు.



భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆయన చూపిన మార్గాలు భవిష్యత్ తరాలకు దిక్సూసిగా వెలుగొందుతాయని, ఆయన చూపిన మార్గమే నేడు ఖమ్మం ప్రెస్‌క్లబ్ నిరాదరణకు గురైందని, సమస్యల నిలయంగా మిగిలిందని తెలంగాన యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) అడుగుపెట్టి జర్నలిస్టుల ఆకాంక్షకు అనుగుణంగా, జర్నలిస్టుల పక్షాన నిలబడి గొంతు ఎత్తి సమస్యలు పరిష్కరించుకునే దిశగా అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు వెలుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను అమలు పరచుకుంటూ ప్రెస్‌క్లబ్‌ను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా పయనిస్తామని పేర్కొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు వి రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాలబత్తుల రాఘువ, అమరవరపు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదరుశ్రలు యలమందల జగదీష్, కరీష, అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి , డిప్యూటీ కార్యదర్శి మందటి వెంకటరమణ, ఎస్‌కె జానీపాషా, విజేత, కంచర్ల శ్రీనివాస్, యాకేష్, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు నాగరాజు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, సహాయ కార్యదర్శి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ఈశ్వరి, సాయి, వేణు, శ్రీనివాస్, నరేందర్, జీవన్‌రెడ్డి, రోశిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివాజీ, తిరుపతిరావు, పానకాలరావు, గణేష్, మందుల వెంకటేశ్వర్లు, కిరణ్, జి కుమార్, బండి కుమార్, నరేష్, పురుషోత్తం, యాదగిరి, మోహన్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణారావు, పులి శ్రీనివాస్, ఉత్కంఠం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

